


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :55 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/- 27 గురువారం నవంబర్ 2025



# చంద్రబాబుకు రైతుల ఉసురు తగులుతుంది:

## జగన్ తీవ్ర వ్యాఖ్యలు

-కూటమి పాలనలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదన్న జగన్

-టన్ను రూ.30 వేలు పలికిన అరటి ఇప్పుడు రూ.2 వేలకే పరిమితమైందని ఆవేదన

-18 నెలల్లో రైతులకు ఒక్క రూపాయి ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వలేదని విమర్శ

ఆంధ్రప్రదేశ్‌లో రైతుల పరిస్థితి దారుణంగా తయారైందని, కూటమి ప్రభుత్వ పాలనలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లభించడం లేదని వైసీపీ అధినేత జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా అరటి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఈరోజు తన నియోజకవర్గ పర్యటనలో భాగంగా పులివెందుల సమీపంలోని బ్రాహ్మణపల్లెలో అరటి తోటలను పరిశీలించి, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

2

# ఆస్ట్రేలియా పార్లమెంట్‌లో బురఖా వివాదం

-నిబంధనలపై మహిళా సెనేటర్ వినూత్న నిరసన



2

# శంకరగుప్తం డ్రెయిన్‌పై పవన్ దృష్టి..

## అధికారులకు సున్నిత హెచ్చరిక

-కేశనపల్లి కొబ్బరి రైతులతో పవన్ ముఖాముఖి

-కోనసీమ కొబ్బరి రైతుల గొంతుకనవుతానని వ్యాఖ్య

-సంక్రాంతి తర్వాత డ్రెయిన్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ



2

# త్వరలోనే సమస్యను పరిష్కరిస్తాం

కర్ణాటక కాంగ్రెస్‌లో సీఎం పదవిపై సంక్షోభం

వివాదాన్ని అంగీకరించిన పార్టీ అధ్యక్షుడు ఖర్గే

డీకే శివకుమార్‌కు మద్దతుగా ఢిల్లీలో ఎమ్మెల్యేల మకాం

అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్ అన్న సీఎం సిద్ధరామయ్య




2




## మాక్ అసెంబ్లీ అద్భుతం..

# విద్యార్థులు అదరగొట్టారు



రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అమరావతిలో 'మాక్ శాసనసభ'

175 నియోజకవర్గాల నుంచి విద్యార్థులు పాల్గొని అసెంబ్లీ కార్యకలాపాలు నిర్వహణ

స్పీకర్ ఎన్నిక, ప్రశ్నోత్తరాలు, బిల్లుల ఆమోదంతో ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన సభ

రెండు కీలక బిల్లులపై వాడివేడి చర్చ.. ఆందోళనకు దిగిన ప్రతిపక్ష సభ్యులు

పిల్లల కోసం భారత రాజ్యాంగం పుస్తకాన్ని ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

చట్టాలు చేయడం ముఖ్యం కాదు, వాటిని పాటించడమే అత్యంత ప్రధానం. ప్రతిపక్షం లేవనెత్తిన సమస్యలకు ప్రభుత్వం నిర్మాణాత్మకంగా పరిష్కారం చూపినప్పుడే అది ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. ఈ స్ఫూర్తిని చాటుతూ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అమరావతిలోని రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్ పాఠశాల శాసనసభ' ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది.

2

# విచ్చలవిడిగా మద్యం దుకాణాల ఏర్పాటుపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం

-ఇలాగే పెంచితే తెలంగాణకు కొత్త పేరు పెట్టాల్సి వస్తుందని వ్యాఖ్య

-నివాసాల మధ్య మద్యం షాపుపై స్థానికులు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ



2

రాష్ట్రంలో విచ్చలవిడిగా మద్యం దుకాణాలను ఏర్పాటు చేయడంపై తెలంగాణ హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఇదే పరిస్థితి కొనసాగితే తెలంగాణ రాష్ట్రానికి కొత్త పేరు పెట్టాల్సి వస్తుందని సంచలన వ్యాఖ్యలు చేసింది. నివాస ప్రాంతాల మధ్య మద్యం దుకాణం ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది.

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా ప్రమాణం చేసిన

# నవీన్ యాదవ్

నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ

సోషల్ మీడియాలో వ్యక్తిగతంగా టార్గెట్ చేశారని ఆవేదన

ఉప ఎన్నికలో మద్దతిచ్చిన ఎంఐఎంకు కృతజ్ఞతలు తెలిపిన నవీన్



2

## నాకు పదవి ముఖ్యం కాదు..

# పార్టీయే ముఖ్యం:

-డీకే శివకుమార్



2

# రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లే కనిపించాలి:

-గుంతల్లేని రహదారులే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అన్న సీఎం చంద్రబాబు

-ఏపీ-లింక్ సంస్థను ఆర్థికంగా బలోపేతం చేయాలని అధికారులకు ఆదేశం

-రోడ్ల నిర్మాణంలో నాణ్యత, ఇంజనీర్లకు జవాబుదారీతనం తప్పనిసరి

-పనుల పర్యవేక్షణకు డ్రోన్లు, శాటిలైట్ టెక్నాలజీ వినియోగించాలని సూచన



2

# మాక్ అసెంబ్లీ అద్భుతం.. విద్యార్థులు అదరగొట్టారు

రాజ్యాంగ విలువలు, చట్టసభల కార్యకలాపాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్న విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వినూత్న ఆలోచనకు ఇది రూపం దాల్చింది. నిజమైన అసెంబ్లీని తలపించేలా సాగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ వాగ్ధాటితో, విషయ పరిజ్ఞానంతో అందరినీ ఆకట్టుకున్నారు.

రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల నుంచి 175 మంది విద్యార్థులను ఎంపిక చేసి ఈ మాక్ అసెంబ్లీని నిర్వహించారు. ఇందులో ముఖ్యమంత్రిగా ఎం. లీలా గౌతమ్, ప్రతిపక్ష నేతగా సౌమ్య, ఉపముఖ్యమంత్రిగా కోడి యోగి, విద్యాశాఖ మంత్రిగా చిన్మయి, స్పీకర్‌గా స్వాతి వ్యవహరించారు. సభాపతి ఎన్నిక నుంచి బిల్లుల ఆమోదం వరకు అన్ని ప్రక్రియలను విద్యార్థులే స్వయంగా నిర్వహించారు. అధికార, ప్రతిపక్షాల మధ్య వాదోపవాదాలు, సమస్యలపై చర్చలతో సభా కార్యక్రమాలు హోరాహోరీగా సాగాయి.

**స్పీకర్ ఎన్నిక.. సభా గౌరవంపై హామీ**

ముందుగా ప్రొటెం స్పీకర్ ఆధ్వర్యంలో సభ ప్రారంభమైంది. జాతీయ గీతాలాపన అనంతరం స్పీకర్ ఎన్నిక ప్రక్రియ చేపట్టారు. కోడూరు ఎమ్మెల్యేగా ఉన్న విద్యార్థి కే. లోకేశ్వర్ రెడ్డి.. కుమారి స్వాతి పేరును స్పీకర్ పదవికి ప్రతిపాదించగా, మరో సభ్యుడు బి. అనిల్ కుమార్ బలపరిచారు. స్వాతి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించగానే, ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత ఆమెను గౌరవంగా స్పీకర్ కుర్చీ వద్దకు తోడ్కొని వెళ్లారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. స్పీకర్ అధికార, ప్రతిపక్షాలకు సమానమని, సభా నిర్వహణలో పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ప్రతిపక్ష నేత స్పందిస్తూ.. "ప్రభుత్వం మెజారిటీతో మా గొంతు నొక్కాలని చూస్తే, మీరే మాకు రక్షణగా నిలవాలి" అని కోరారు. దీనికి స్పీకర్ బదులిస్తూ.. "ఈ కుర్చీకి కుడి, ఎడమలు ఉండవు. కేవలం రాజ్యాంగం, సభా నియమాలు మాత్రమే ఉంటాయి. ప్రతిపక్షానికి తగిన సమయం ఇస్తాను. సభా గౌరవాన్ని కాపాడటం మనందరి బాధ్యత" అని స్పష్టం చేశారు.

**వాడివేడిగా ప్రశ్నోత్తరాలు.. మొబైల్ వ్యసనంపై చర్చ**

స్పీకర్ ఎన్నిక తర్వాత ప్రశ్నోత్తరాల సమయం, జీరో అవర్ నిర్వహించారు. వ్యవసాయం, విద్య, హోం, క్రీడలు, పట్టణాభివృద్ధి వంటి పలు శాఖలకు సంబంధించి సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులుగా ఉన్న విద్యార్థులు సమాధానాలు ఇచ్చారు. ముఖ్యంగా, విద్యార్థుల్లో మొబైల్ వ్యసనంపై ఈ ఏడాది ఎన్ని కేసులు నమోదయ్యాయనే ప్రశ్నకు, వందల్లో కేసులు నమోదయ్యాయని విద్యాశాఖ మంత్రి తెలిపారు. బాధితులకు కౌన్సిలింగ్ ఇస్తున్నామని, డీ-అడిక్షన్ సెంటర్ల ఏర్పాటు పరిశీలనలో ఉందని చెప్పారు.

అయితే, మంత్రి సమాధానంపై ప్రతిపక్ష సభ్యుడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "ప్రభుత్వం వద్ద కచ్చితమైన లెక్కలు లేవు. మీరు పైలట్ సెంటర్లు తెరిచేలోగా విద్యార్థుల భవిష్యత్తు స్విచ్ ఆఫ్ అయిపోతుంది" అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. దీంతో సభలో కాసేపు గందరగోళం నెలకొంది. మంత్రి స్పందిస్తూ, "మేం విద్యార్థులను బాధితులుగా చూస్తున్నాం, మీరు అల్లరి మీద దృష్టిపెట్టారు" అంటూ బదులిచ్చారు.

**బిల్లులపై రగడ.. రంగంలోకి మార్షల్స్**

అనంతరం సభలో 'ఆంధ్రప్రదేశ్ పిల్లల ఆన్‌లైన్ భద్రత-సోషల్ మీడియా నియంత్రణ బిల్లు-2025', 'ఆంధ్రప్రదేశ్ విద్యార్థి పర్యావరణ పరిరక్షణ చట్టం-2025' అనే రెండు బిల్లులను ప్రవేశపెట్టారు. పర్యావరణ పరిరక్షణ బిల్లుపై ప్రతిపక్షం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటాలనే నిబంధన పిల్లలపై భారం మోపడమేనని ఆరోపిస్తూ ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లి నిరసన తెలిపారు.

స్పీకర్ ఎంతగా విజ్ఞప్తి చేసినా వారు వెనక్కి తగ్గకపోవడంతో మార్షల్స్‌ను పిలవాల్సి వచ్చింది. మార్షల్స్ రంగప్రవేశం చేసి ఆందోళన చేస్తున్న సభ్యులను సభ నుంచి బయటకు పంపించారు. అనంతరం మూజువాణి ఓటింగ్ ద్వారా రెండు బిల్లులకు సభ ఆమోదం తెలిపింది.

**పుస్తకావిష్కరణ.. విద్యార్థులతో మమేకమైన నేతలు**

మాక్ అసెంబ్లీ ముగిసిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు సభకు హాజరయ్యారు. పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించిన 'భారత రాజ్యాంగం' పుస్తకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులతో కలిసి రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. మంత్రి నారా లోకేశ్ స్వయంగా విద్యార్థులకు శాసనసభ, శాసనమండలి హాళ్లను చూపించి, వాటి ప్రాముఖ్యతను వివరించారు. వారితో కలిసి భోజనం చేసి, ఫోటోలు దిగి వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ప్రజాస్వామ్య ప్రక్రియపై మరుపురాని అనుభూతిని అందించింది.

# రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లే కనిపించాలి:

రాష్ట్రంలోని రహదారులను గుంతలు లేకుండా (పాత్ హోల్ ఫ్రీ) తీర్చిదిద్దడమే ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యతాంశమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అదే సమయంలో, ప్రభుత్వం త్వరలో ఏర్పాటు చేయనున్న ఆంధ్రప్రదేశ్ లాజిస్టిక్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఏపీ-లింక్) ను ఆర్థికంగా బలోపేతం చేయడంపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. బుధవారం సచివాలయంలో రహదారులు, భవనాల (ఆర్ అండ్ బీ) శాఖపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, "ఏపీ-లింక్ సంస్థ ద్వారా రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి. దానిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఆర్ అండ్ బీ శాఖకు వివిధ మార్గాల్లో వచ్చే ఆదాయాన్ని ఏ మేరకు వినియోగించుకోవచ్చో పరిశీలించాలి. లాజిస్టిక్స్ రంగంలోకి భారీగా పెట్టుబడులు ఆకర్షిస్తే సంస్థ బలపడుతుంది. తద్వారా రాష్ట్రంలో రహదారుల నెట్‌వర్క్‌తో పాటు ఇతర మౌలిక సదుపాయాలను అద్భుతంగా తీర్చిదిద్దవచ్చు" అని దిశానిర్దేశం చేశారు.

**నిర్మాణంలో నాణ్యత, జవాబుదారీతనం ముఖ్యం**

రోడ్ల నిర్మాణం, నిర్వహణలో నాణ్యతా ప్రమాణాల విషయంలో ఏమాత్రం రాజీ పడకూడదని సీఎం స్పష్టం చేశారు. "నాణ్యతలో రాజీపడే కాంట్రాక్టర్లను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా, పర్యవేక్షణ చేసే ఇంజనీర్లు కూడా పూర్తి జవాబుదారీతనంతో పనిచేయాలి. రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లే కనిపించాలి" అని ఆయన అన్నారు. ఈ ఏడాది మార్చిలో ఆమోదించిన పనులు కేవలం 10-15 శాతం మాత్రమే పూర్తి కావడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన సీఎం, ఇటీవల ఆమోదం పొందిన పనులను వచ్చే నెల నుంచి ప్రారంభించాలని, పెండింగ్‌లోని పనులన్నీ వచ్చే ఏడాది నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు.

**పర్యవేక్షణకు ఆధునిక టెక్నాలజీ**

రహదారుల పరిస్థితిని, నిర్మాణ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ఆధునిక టెక్నాలజీని వినియోగించుకోవాలని చంద్రబాబు సూచించారు. "అవసరమైతే డ్రోన్లు, లైడార్ సర్వే, శాటిలైట్ సర్వేల ద్వారా రోడ్ల పరిస్థితిని, పనుల నాణ్యతను పరిశీలించాలి" అని తెలిపారు. మొంథా తుఫాను వల్ల దెబ్బతిన్న రోడ్లు, వంతెనల పునరుద్ధరణ పనులను వెంటనే పూర్తి చేయాలని, పీపీపీ విధానంలో చేపట్టే రోడ్ల జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు. వైట్ టాపింగ్ రోడ్ల నిర్మాణంపై పైలట్ ప్రాజెక్టులు చేపట్టాలని సూచించారు. రాష్ట్ర రహదారులతో పాటు జాతీయ రహదారుల పనుల్లోనూ జాప్యం జరగకుండా చూడాలని, భూసేకరణ వంటి అంశాల్లో కేంద్రానికి పూర్తి సహకారం అందించాలని అధికారులకు స్పష్టం చేశారు. "ప్రజాప్రతినిధులంతా 'స్టేట్ ఫస్ట్-డెవలప్‌మెంట్ ఫస్ట్' అనే విషయాన్ని గుర్తించి పనిచేయాలి" అని సీఎం పిలుపునిచ్చారు. ఈ సమీక్షలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఆర్ అండ్ బీ, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా ప్రమాణం చేసిన నవీన్ యాదవ్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం నూతన ఎమ్మెల్యేగా కాంగ్రెస్ నేత నవీన్ యాదవ్ ఈరోజు ప్రమాణ స్వీకారం చేశారు. అసెంబ్లీలోని స్పీకర్ కార్యాలయంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆయనతో ప్రమాణం చేయించారు. అనంతరం నవీన్ యాదవ్ మీడియాతో మాట్లాడారు.

రాజ్యాంగ దినోత్సవం రోజున ఎమ్మెల్యేగా ప్రమాణం చేయడం తన అదృష్టమని నవీన్ యాదవ్ అన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, నియోజకవర్గ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను తప్పకుండా నెరవేరుస్తానని ఆయన స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా నవీన్ యాదవ్ కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సమయంలో సోషల్ మీడియాలో తనతో పాటు తన కుటుంబ సభ్యులను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుని దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌పై తాను వేసిన కేసును వెనక్కి తీసుకున్నట్లు తెలిపారు. గోపీనాథ్ జీవించి ఉన్నా, లేకపోయినా నియోజకవర్గంలో ఉప ఎన్నిక జరిగి ఉండేదని, కేసు కోర్టులో విచారణ దశలో ఉండగానే ఆయన మరణించారని పేర్కొన్నారు.

ఉప ఎన్నికలో తమకు మద్దతుగా నిలిచిన ఎంఐఎం పార్టీకి నవీన్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. జూబ్లీహిల్స్ గెలుపు కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో నమ్మకాన్ని మరింత పెంచిందని ఆయన అభిప్రాయపడ్డారు.

# నాకు పదవి ముఖ్యం కాదు.. పార్టీయే ముఖ్యం:

కర్ణాటక రాజకీయాల్లో ముఖ్యమంత్రి మార్పుపై జరుగుతున్న చర్చల నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. తనకు ముఖ్యమంత్రి పదవి ముఖ్యం కాదని, పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావడమే తన ఏకైక లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. బుధవారం బెంగళూరులో మీడియాతో మాట్లాడిన ఆయన, పార్టీ అంతర్గత వ్యవహారాలు, భవిష్యత్ వ్యూహాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. "నాకు ముఖ్యమంత్రి పదవి గానీ, మరే ఇతర ఉన్నత పదవి గానీ ముఖ్యం కాదు. పార్టీలోని ప్రతి ఒక్కరితో కలిసికట్టుగా పనిచేసి, రాష్ట్రాన్ని మళ్లీ అధికారంలోకి తీసుకురావడమే ప్రధానం" అని శివకుమార్ అన్నారు. అధికార పంపకాల గురించి ఏవైనా చర్చలు జరిగితే, అవి పార్టీ నాలుగు గోడల మధ్యే జరుగుతాయని, సరైన సమయంలో పార్టీ అధిష్ఠానమే సరైన నిర్ణయం తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో వ్యక్తి పూజలకు తావులేదని, ఇక్కడ పార్టీకే ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని, తాను సామూహిక నాయకత్వాన్ని నమ్ముతానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాలపై డీకే శివకుమార్ విమర్శలు గుప్పించారు. తమ పార్టీ అంతర్గత విషయాల గురించి బీజేపీ, జేడీఎస్ నేతలు బహిరంగంగా మాట్లాడాల్సిన అవసరం లేదని, ముందు వారి సొంత సమస్యలను పరిష్కరించుకోవాలని హితవు పలికారు. "కాంగ్రెస్‌లో ఉన్నది ఒకే వర్గం, అది 'కాంగ్రెస్ వర్గం' మాత్రమే. కష్టకాలంలో పార్టీ నాకు అండగా నిలిచింది. నా గురించి ప్రతిపక్ష నేతలు ఆందోళన చెందాల్సిన పనిలేదు. నేను పక్కా కాంగ్రెస్ వాదిని" అని ఆయన అన్నారు. రానున్న 2028, 2029 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకువచ్చే వ్యూహంపై సీనియర్ నేత, ప్రజాపనుల శాఖ మంత్రి సతీశ్ జార్కిహోళితో చర్చించినట్లు శివకుమార్ వెల్లడించారు. సతీశ్ జార్కిహోళి పార్టీకి ఒక పెద్ద ఆస్తి అని, తామిద్దరం కలిసికట్టుగా పనిచేస్తామని చెప్పారు. "ఈ విజయం కోసం నేను ఒక్కడినే కష్టపడలేదు. మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, సిద్ధరామయ్య నాయకత్వంలో, ఎమ్మెల్యేలందరి సమష్టి కృషితో పార్టీ అధికారంలోకి వచ్చింది. ఈ విజయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది" అని ఆయన వివరించారు. ప్రతిపక్ష నేత ఆర్. అశోక్ చేసిన "శివకుమార్ వొక్కలిగలకు నాయకుడు కాదు" అనే వ్యాఖ్యపై స్పందిస్తూ, "నేను వొక్కలిగ నాయకుడినని ఎప్పుడూ చెప్పుకోలేదు. నేను కాంగ్రెస్ పార్టీ నాయకుడిని. కాకపోతే, ఆ కులంలో పుట్టానన్నది వాస్తవం. మనం కులానికి, మతానికి దూరంగా ఉండాలనుకున్నా, అవి మనల్ని వదిలిపెట్టవు" అని డీకే శివకుమార్ వ్యాఖ్యానించారు.

# చంద్రబాబుకు రైతుల ఉసురు తగులుతుంది:

ఈ సందర్భంగా జగన్ మీడియాతో మాట్లాడుతూ.. తమ ప్రభుత్వ హయాంలో టన్ను అరటి ధర రూ.30 వేల వరకు పలికిందని గుర్తు చేశారు. అరటి ఎగుమతుల కోసం అనంతపురం-ఢిల్లీ, తాడిపత్రి-ముంబైకి ప్రత్యేక రైళ్లను కూడా నడిపామని, కానీ ఇప్పుడు టన్ను రూ.2 వేలకు కూడా కొనేవారు లేక పంట చెట్లపైనే మాగిపోతోందని విమర్శించారు. కూటమి ప్రభుత్వానికి రైతులపై ప్రేమ లేకపోవడం వల్లే ఈ దుస్థితి ఏర్పడిందన్నారు. గత 18 నెలల కాలంలో రాష్ట్రంలో 16 సార్లు విపత్తులు సంభవించినా, రైతులకు ఒక్క రూపాయి కూడా ఇన్‌పుట్ సబ్సిడీ అందించలేదని జగన్ ఆరోపించారు. తమ హయాంలో సీజన్ ముగిసేలోపే పరిహారం అందించామని తెలిపారు. "వ్యవసాయం దండగ అని చంద్రబాబు నమ్ముతారు. అందుకే అన్నదాత సుఖీభవ హామీని నిలబెట్టుకోలేదు. రైతులు ఎరువులను సైతం బ్లాక్‌లో కొనుగోలు చేయాల్సిన పరిస్థితిని కల్పించారు" అని మండిపడ్డారు. అరటి మాత్రమే కాకుండా మిర్చి, పసుపు, పొగాకు వంటి ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదని జగన్ పేర్కొన్నారు. చంద్రబాబుకు రైతుల ఉసురు తప్పకుండా తగులుతుందని, ఈ కూటమి ప్రభుత్వం త్వరలోనే బంగాళాఖాతంలో కలవడం ఖాయమని ఆయన హెచ్చరించారు.

# శంకరగుప్తం డ్రెయిన్‌పై పవన్ దృష్టి..

కోనసీమ కొబ్బరి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని, వారి గొంతుకనవుతానని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భరోసా ఇచ్చారు. ఈరోజు కోనసీమ జిల్లాలో పర్యటించిన ఆయన, శంకరగుప్తం డ్రెయిన్ కారణంగా నష్టపోయిన కేశనపల్లి కొబ్బరి రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను ఓపికగా విన్నారు. కేవలం రూ.22 కోట్ల నిధులు ఇచ్చి హడావుడి చేసేందుకు తాను రాలేదని, సమస్యను మూలాల నుంచి పరిష్కరించేందుకు కృషి చేస్తానని పవన్ స్పష్టం చేశారు. సంక్రాంతి పండుగ తర్వాత కోనసీమ వ్యాప్తంగా ఉన్న డ్రెయిన్ల సమస్యపై పూర్తిస్థాయి కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. "గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తున్నాం. అబద్ధపు మాటలు చెబితే యువత నమ్మరు" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా శంకరగుప్తం డ్రెయిన్ సమస్యపై అధికారుల తీరును పవన్ కల్యాణ్ సున్నితంగా తప్పుబట్టారు. డ్రెయిన్ ఆక్రమణలపై అధికారులు ఎందుకు దృష్టి పెట్టలేదని ప్రశ్నించారు. గతంలో ఇరిగేషన్ నిపుణుడు రోశయ్య కమిటీ ఇచ్చిన నివేదికను ఎందుకు పక్కన పెట్టారని నిలదీశారు. రైతుల సమస్యలపై అధికారులకు పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు

# విచ్చలవిడిగా మద్యం దుకాణాల ఏర్పాటుపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం

వివరాల్లోకి వెళ్తే.. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సత్యనారాయణ కాలనీలో నివాసాల మధ్య కొత్తగా మద్యం దుకాణం ఏర్పాటు చేయడాన్ని సవాల్ చేస్తూ స్థానికులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి నేతృత్వంలోని ధర్మాసనం ఈరోజు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ధర్మాసనం ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేసింది. మద్యం దుకాణాల నియంత్రణపై తమకు పూర్తి అధికారాలు లేనప్పటికీ, ప్రభుత్వం ఒక విధానపరమైన నిర్ణయం తీసుకునే వరకు తాము ఆదేశాలు జారీ చేస్తామని స్పష్టం చేసింది. కనీసం రహదారిపైకి మద్యం దుకాణాలు కనిపించకుండా ఏర్పాటు చేయాలన్న ఆదేశాలను కూడా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించింది. ఈ వ్యవహారంపై పూర్తి వివరణ ఇవ్వాలని నాగారం మున్సిపల్, ఎక్సైజ్ శాఖ అధికారులతో పాటు సదరు మద్యం దుకాణం యజమానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

# త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని అధిష్ఠానం

కర్ణాటక కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి పదవి చుట్టూ ముసురుకున్న వివాదాన్ని పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తొలిసారి బహిరంగంగా అంగీకరించారు. సీఎం సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మధ్య ఆధిపత్య పోరు నడుస్తోందని అంగీకరించిన ఆయన, ఈ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. "నేను, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ కలిసి దీనికి ఒక ముగింపు పలుకుతాం" అని ఆయన మీడియాకు తెలిపారు. 2023 ఎన్నికల తర్వాత సీఎం పదవిని చెరో 2.5 ఏళ్లు పంచుకోవాలనే ఒప్పందం జరిగిందనే ప్రచారం నేపథ్యంలో ఈ సంక్షోభం ముదిరింది. ఆ గడువు సమీపించడంతో డీకే శివకుమార్ వర్గానికి చెందిన కొందరు ఎమ్మెల్యేలు ఢిల్లీకి చేరుకుని అధిష్ఠానంపై ఒత్తిడి పెంచారు. వారిలో ఒకరైన ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ... 200 శాతం డీకే శివకుమార్ త్వరలో సీఎం అవుతారు అని ధీమా వ్యక్తం చేశారు. ఈ పరిణామాలపై డీకే శివకుమార్ ఆచితూచి స్పందించారు. పార్టీకి ఇబ్బంది కలిగించేలా తాను బహిరంగంగా మాట్లాడనని, అయితే ఆశలు కలిగి ఉండటంలో తప్పులేదని వ్యాఖ్యానించారు. మరోవైపు, సీఎం సిద్ధరామయ్య కూడా అధిష్ఠానం నిర్ణయమే అంతిమమని, ఈ గందరగోళానికి తెరదించాల్సిన బాధ్యత హైకమాండ్‌దేనని పేర్కొన్నారు. గత వారం వరకు పార్టీలో ఎలాంటి విభేదాలు లేవని, అంతా బీజేపీ సృష్టిస్తున్న ప్రచారమని కాంగ్రెస్ అధికార ప్రతినిధి రణ్‌దీప్ సుర్జేవాలా చెప్పడం గమనార్హం. డిసెంబర్ 1న పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యేలోపు ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. రానున్న 48 గంటల్లో రాహుల్ గాంధీతో ఖర్గే భేటీ అయి, ఆ తర్వాత ఇరువురు నేతలను ఢిల్లీకి పిలిపించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# ఆస్ట్రేలియా పార్లమెంట్ లో బురఖా వివాదం

న్యూఢిల్లీ,నవంబర్26( : ఆస్ట్రేలియా పార్లమెంట్ లో బురఖాపై వివాదం నెలకొంది. దేశంలో బురఖాను నిషేధించాలని డిమాండ్ చేస్తూ ఓ మహిళా సెనేటర్ బురఖా ధరించి పార్లమెంట్ కు హాజరుకావడంపై తోటి సభ్యులు అభ్యంతరం తెలిపారు. బురఖాను నిషేధించాలన్న ఆమె ప్రతిపాదనను తిరస్కరించారు. ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన స్పీకర్.. సదరు సెనేటర్ ను మూడు నెలల పాటు సస్పెండ్ చేశారు. ఆస్ట్రేలియాలో బురఖాను, ముఖాన్ని పూర్తిగా కప్పి ఉంచే వస్త్రాలను నిషేధించాలని డిమాండ్ చేస్తూ సెనేటర్ పౌలిన్ హాన్ సన్ (71) పార్లమెంట్ లో ఓ బిల్లును ప్రవేశ పెట్టారు. ఈ బిల్లుపై చర్చకు కూడా తోటి సెనేటర్లు అంగీకరించకపోవడంపై మండిపడ్డ హాన్ సన్.. దీనికి నిరసనగా తల నుంచి పాదం వరకు కప్పి ఉంచే బురఖా ధరించి పార్లమెంట్ కు వచ్చారు. అయితే, బురఖాలో సమావేశాలకు హాజరుకావడం పార్లమెంట్ తో పాటు తోటి సెనేటర్లను అవమానించడమేనని, హాన్ సన్ తీరు తీవ్ర అభ్యంతరకరంగా ఉందని మిగతా సెనేటర్లు విమర్శించారు. హాన్ సన్ తీరుపై స్పీకర్ కూడా మండిపడ్డారు. వెంటనే సభకు క్షమాపణ చెప్పాలని ఆదేశించారు. దీనికి హాన్ సన్ ససేమిరా అనడంతో స్పీకర్ ఆమెను ఫిబ్రవరి వరకూ సస్పెండ్ చేశారు.

అక్షర విజేత

27 గురువారం నవంబర్ 2025

# అందని ద్రాక్షాల కూరగాయల మార్కెట్ భవనం.




## మూడు సంవత్సరాలు దాటిన ప్రారంభానికి నోచుకోని కూరగాయల మార్కెట్.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో మంచాల రోడ్డులో నిర్మించిన కూరగాయల మార్కెట్ ను గత ప్రభుత్వం 2022 సంవత్సరంలో నాటి మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు, సబితా ఇంద్రారెడ్డి 106.00 లక్షల రూపాయల వ్యయంతో ప్రారంభించినప్పటికీ ఇప్పటివరకు ప్రారంభానికి నోచుకోలేదు. కూరగాయలు అమ్ముకునే రైతులకు, చిరు వ్యాపారులకు అందని ద్రాక్షాల కూరగాయల మార్కెట్ నూతన భవనం తయారైందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కూరగాయలు అమ్ముకొని జీవనం సాగించే రైతులు చిరు వ్యాపారులు, ఎండనక, వాననక, దుమ్ము ధూళిలో చెత్త కుప్పల మారిన ప్రదేశంలో ఎలాంటి సదుపాయాలు లేకున్నా తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. వివిధ గ్రామాల నుంచి వచ్చే రైతులకు, ముఖ్యంగా మహిళలకు మూత్రశాలలు లేకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. తమకు నిర్మించిన ఈ భవనాన్ని వెంటనే ప్రారంభించి రైతులకు వ్యాపారులకు అందుబాటులో తీసుకురావాలని కూరగాయలు అమ్మే రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.

**సమస్య పరిష్కరించకపోతే బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం.**

**ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్.**

వీరపట్టణం మున్సిపాలిటీ పరిధిలోని మంచాల రోడ్డులో అసంపూర్తిగా నిలిచిపోయిన కూరగాయల మార్కెట్ నిర్మాణాన్ని భారతీయ జనతా పార్టీ వీరపట్టణం శాఖ నాయకులు బుధవారం సందర్శించారు. నిర్మాణ పనులలో జాప్యం, మార్కెట్ పరిసరాలలో నెలకొన్న దారుణమైన పరిస్థితులపై వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సందర్శన అనంతరం, బీజేపీ నాయకులు ప్రధాన కార్యదర్శి జెనిగా శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులు చెరుకూరి సురేష్, ఆకుల సంతోష్, మైలారం శివ, బీజేవైఎం మున్సిపల్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, మున్సిపల్ కిసాన్ మోర్చా అధ్యక్షులు బస్వాపురం గోవర్ధన్, చంద్రశేఖర్ రెడ్డి, సాయిలు మున్సిపల్ కమిషనర్ ని కలిసి, మార్కెట్‌కు సంబంధించిన సమస్యలను వివరిస్తూ ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. మంచాల్ రోడ్డులో చేపట్టిన కూరగాయల మార్కెట్ నిర్మాణం మధ్యలోనే ఆగిపోవడం



వలన ప్రజలకు, వ్యాపారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. మార్కెట్ నిర్మాణ కాంట్రాక్టర్ నాగేశ్వరరావుకు సంబంధించిన వ్యక్తులు ఆ ప్రాంగణంలో అక్రమంగా నివాసం ఉంటున్న పరిస్థితిని కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. పరిస్థితిని అర్థం చేసుకొని సమస్యను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో బిజెపి మున్సిపల్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్ డిమాండ్ చేశారు.

.

**తక్షణమే ప్రాథమిక చర్యలు చేపడతాం.**

**ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి.**

## కనీస సదుపాయం కల్పించండి...

### ఆకుకూరలు అమ్మే లక్ష్మమ్మ



మార్కెట్ పరిసరాల్లో పారిశుధ్య లోపం తీవ్రంగా ఉండి, మొత్తం ప్రాంతం అధ్వానంగా మారింది. కనీసం మహిళలకు మూత్రశాలను కూడా అందుబాటులో లేకపోవడంతో రోజు ఇబ్బందులకు గురవుతున్నాం. ప్రభుత్వం మాలాంటి చిరు వ్యాపారులని దృష్టిలో ఉంచుకొని ఇప్పటికే నిర్మాణం పూర్తి అయినప్పటికీ ప్రారంభానికి నోచుకోని కూరగాయల మార్కెట్ మడిగలను మా వ్యాపారులకు కేటాయిస్తే సంతోషిస్తాం అన్నారు

కూరగాయలు అమ్మే వ్యాపారుల సమస్యలపై తక్షణమే దృష్టి సారించి, తగిన చర్యలు తీసుకుంటామని, పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచి వ్యాపారులకు, వినియోగదారులకు మంచి వాతావరణాన్ని కల్పిస్తామన్నారు. కాంట్రాక్టర్ తో మాట్లాడి మరియాలలో నివాసం ఉంటున్న వ్యక్తులను ఖాళీ చేయిస్తామన్నారు. ఇప్పటికే 11 లక్షల రూపాయలతో బాత్రూంలు కట్టడానికి అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. రెండు నెలలలో ఈ స్థలాన్ని మార్కెట్ కమిటీ హ్యాండ్ ఓవర్ చేసుకుంటుందని సమాచారం ఉందని, సమస్య ను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తామని ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి తెలిపారు

# “నీ ఓమ్” ఇంటీరియర్, ఆర్కటేక్చర్ డిజైన్ స్టూడియో ప్రారంభం







అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :

నిజామాబాద్ నగరంలోని ఆర్మూర్ రోడ్డులో “నీ ఓమ్” ఆ కంపెనీ ఎండి నికిత్ కుటుంబ సభ్యుల చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. నిర్మాణాలకు ఇంటి లోపల ఇంటీరియర్, ఆర్కిటెక్చర్, ప్లానింగ్ ను హైదరాబాద్ లాంటి మహానగరాల్లో తో పోల్చే విధంగా నిజామాబాద్ జిల్లా వాసుల కోసం జిల్లా కేంద్రంలో ఈ తమ కంపెనీని ప్రారంభించడం జరిగిందని కంపెనీ ఎండి నికిత్ పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఇంటి లోపల, ప్రజలకు నచ్చే నచ్చే ప్రజలకు నచ్చే మెచ్చే విధంగా ఇంటీరియర్ డెకరేటర్ ను సదుపాయాలను ప్రజల ముందు ఉంచుతున్నామని ఆయన అన్నారు. ఇప్పటికే హైదరాబాద్ లో విజయవంతం గా కొనసాగుతుందని, ఇప్పుడు నిజామాబాద్ ప్రజలకోసం రెండో బ్రాంచ్ ను ప్రారంభించామని ప్రజలు ఒక్కసారి తమ బ్రాంచ్ కు వచ్చి సందర్శించి కొత్తగా ఇల్లు నిర్మించుకునే వారి కోసం తమ ఇంట్లో ఇంటీరియల్, ఆర్కిటెక్చర్ ప్లానింగ్ చేసుకునే వారి కోసం నిజామాబాద్ జిల్లా కేంద్రం లో తమ షోరూం కు వచ్చి మీకు నచ్చే డిజైన్లను ఎంపిక చేసుకోవచ్చని ఆయన అన్నారు

# మహానగరంతోపాటు మహేశ్వరం అభివృద్ధి కిచ్చన్న గారి లక్ష్మా రెడ్డి

అక్షర విజేత మహేశ్వరం పురపాలికల విలీనంతో సమగ్ర అభివృద్ధి పట్టణ ప్రణాళికత్వరలో డివిజన్ల పునర్విభజన, సర్కిల్, జోనల్ ఆఫీసుల ఏర్పాటు కందుకూర్, మహేశ్వరం మండలాలకు ఫ్యూచర్ సిటీ మణిహారంనవంబర్ 26, 2008 ముంబై దాడుల మృతులకు నివాళిగ్రేటర్ హైదరాబాద్ లో మహేశ్వరం నియోజకవర్గంలోని రెండు మున్సిపాలిటీలు, రెండు కార్పొరేషన్లు విలీనం చేయటం హర్షనీయమని కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో మెట్రో నగరంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ లో శివారు గ్రామాలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు కలపటం వల్ల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతాయని కేఎల్ఆర్ చెప్పారు. గతంలోనే చెప్పిన కె ఎల్ ఆర్, తుక్కుగూడ, జల్ పల్లి మున్సిపాలిటీలు, బడంగ్ పేట, మీర్పేట్ కార్పొరేషన్లను గ్రేటర్ లో విలీనం చేయనున్నట్లు కాంగ్రెస్ శ్రేణులకు కొద్ది నెలల క్రితమే సంకేతం ఇచ్చారు. ఇప్పుడు అదే నిజం అయింది. ఓ ఆర్ ఆర్ లోపల ఉన్న 27 పురపాలికలను జిహెచ్ఎంసి లో అంతర్భాగం చేయటం వల్ల పట్టణ ప్రణాళిక ద్వారా అభివృద్ధి ఫలాలు అందరికీ సమానంగా అందుతాయని లక్ష్మారెడ్డి, తెలిపారు. కందుకూరు, మహేశ్వరం మండలాలకు ఫ్యూచర్ సిటీ మణిహారంగా నిలవనుందని ఆనందం వ్యక్తం చేశారు. గ్రేటర్



హైదరాబాద్ శివారు మున్సిపాలిటీల విలీనంతో మినీ తెలంగాణగా మారనుంది. త్వరలోనే డివిజన్ల పునర్విభజన జరిగితే జనాభా ప్రతిపాదికన, దామాషా ప్రకారం రిజర్వేషన్లు, సీట్ల కేటాయింపు ఉంటుందని కిచ్చెన్న ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలోనే అతిపెద్ద మహానగరంగా గ్రేటర్ హైదరాబాద్ కీర్తికెక్కనుంది. విస్తరణతో దాదాపు 2 కోట్ల జనాభాకు పాలన సౌలభ్యం, నగరవాసులకు మెరుగైన మౌలిక వసతుల కల్పన జరుగుతుందని కెఎల్ఆర్, అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ సమగ్ర అభివృద్ధి ప్రణాళికతో విలీన పురపాలకలు శరవేగంగా అభివృద్ధి దిశలో పయనిస్తాయని తెలిపారు. 2008 నవంబర్ 26 ముంబై దాడుల్లో 166 మంది అసువులుబాయగా... అనేక మంది గాయపడ్డారు. మృతి చెందిన వారికి నివాళి అర్పించారు, నాటి మారణహోమానికి సరిగ్గా నేటికి 17ఏళ్లు పూర్తయింది. కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి,

# గ్రామపంచాయతీ బరిలో తగ్గేదేలే అంటున్న తెలుగు తమ్ముళ్లు



అక్షర విజేత ఎర్రుపాలెం:

స్థానిక సంస్థ ఎన్నికల్లోని గ్రామపంచాయతీ పోటీలో మండలంలోని అన్ని గ్రామపంచాయతీ స్థానాల నుంచి పోటీ చేసేందుకు తెలుగు తమ్ముళ్లు సిద్ధంగా ఉన్నారని తెలుగుదేశం మండలం అధ్యక్షులు గూడూరు వెంకటేశ్వర రెడ్డి బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో పేర్కొన్నారు. స్థానిక మండల కేంద్రమైన ఎర్రుపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గ్రామపంచాయతీ ఎలక్షన్ల ప్రక్రియలో భాగంగా తెలుగుదేశం పార్టీ కీలక నిర్ణయాలు వెలువరించింది. దానిలో భాగంగా పార్టీ కార్యకర్తలు ఆయా గ్రామాల పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘాలతో చర్చించి అందరి మనోభావాల మేరకు నిర్ణయాలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీ సర్పంచి, వార్డు మెంబర్లుతో సహా నామినేషన్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన ప్రకటించారు. పోటీకి తగ్గేది లేదంటున్న తెలుగు తమ్ముళ్ల ఉత్సాహాన్ని ఆపడం ఎవరి తరం కాదని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గురజాల సత్యనారాయణ, దేవరకొండ మోహన్ రావు,జవాజి భాస్కరరావు,వాసిరెడ్డి శివకుమారి, శీలం నాగిరెడ్డి, కొర్లపాటి శ్రీనివాసరావు, బొగ్గుల సత్యనారాయణ రెడ్డి, వేముల వెంకటేశ్వరరావు, రాజా,గంగవరపు కృష్ణారావు, మారాబత్తుల వెంకన్న, ఎస్కే లాల్,రమేష్,భాస్కర్ రెడ్డి, చాట్ల బాబురావు, వరి కూటి రవికుమార్, తెలుగుదేశం తమ్ముళ్లు, నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు

# వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన ముల్కనూర్ మోడల్ స్కూల్ విద్యార్థిలు

అక్షర విజేత: చిగురుమామిడి హుస్నాబాద్ లో

తెలంగాణ జేఏసీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు భారత రాజ్యాంగం విశిష్టతలు హక్కులు, బాధ్యతలు ఎదుర్కొంటున్న సవాళ్లు అను అంశంపై జిల్లాస్థాయిలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో చిగురుమామిడి మండలం లోని ముల్కనూర్ మోడల్ స్కూల్ కు చెందిన డి.అక్షయ సీఈసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా నల్సార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ వాగేషన్



ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతిని పొందిన విద్యార్థిని డి అక్షయ, పి రాములు పిజిటి సివిక్స్ లను పాఠశాల ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ అభినందించారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకుందాం

## ప్రొఫెసర్ డా. హెచ్. వాగిషన్, నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా హైదరాబాద్

అక్షర విజేత: హుస్నాబాద్

హుస్నాబాద్ పట్టణం లోని రాజ రాజేశ్వర ఫంక్షన్ హాల్ లో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గం జేఏసీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు కు జేఏసీ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్ అధ్యక్షులుగా వ్యవహారించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సదస్సు లో పాల్గొనీ విద్యార్థులను ఉద్దేశించి భారత రాజ్యాంగం ను ప్రతి ఒక్కరూ అధ్యయనం చేయాలని, ఆచరణలో ఉండాలని అంటూ ఫోన్ లో విద్యార్థులకు సందేశం ఇచ్చారు. భారత రాజ్యాంగం -విశిష్టత -హక్కులు -బాధ్యతలు -సవాళ్లు అనే అంశం పై వక్త నల్సార్ లా యూనివర్సిటీ, హైదరాబాద్ ప్రొఫసర్ డా. హెచ్.వాగీషన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలో ని అన్ని దేశాల్లో కంటే ఉత్తమమైన, గొప్ప రాజ్యాంగం అని, ఈ రాజ్యాంగం ను కొంత మంది మతవాదులు, రాజ్యాంగ వ్యతిరేకులు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని నిర్మూలించే విధానాన్ని కొన్ని పార్టీలు పని కట్టుకొని పని చేస్తున్నారని వాళ్ళ పట్ల జాగ్రత్త వహించాలని అన్నారు. ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి మాట్లాడుతూ రాజ్యాంగాన్ని తీసివేసే ప్రయత్నాలు చేస్తున్నారని, కేంద్ర పాలకులు ప్రజాస్వామ్యం ను తుంగలో తొక్కి అపహాస్యం చేస్తున్నారని, వారి పట్ల అప్రమత్తం గా ఉండాలన్నారు. జేఏసీ కన్వీనర్ కవ్వ లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ ఈ తరం విద్యార్థులు రాజ్యాంగంను, ప్రజాస్వామ్యాన్ని అవగాహన చేసుకోవాలన్నారు. డ్రగ్స్, ఆన్లైన్ గేమ్స్ పట్ల యువత అప్రమత్తం గా ఉండాలన్నారుఈ కార్యక్రమం లో వ్యాస రచన పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేసారు హుస్నాబాద్ మండలం లో ప్రథమ బహుమతి మైనారిటీ పాఠశాల విద్యార్థిని ఎండి. అయేషా బీ, సాంఘిక సంక్షేమ కళాశాల విద్యార్థి బి ప్రశాంత్ రెండవ బహుమతి, అక్కన్నపేట మండలం ప్రథమ బహుమతి జి సాయిశ్రీ, కేజీబీవీ, కోహెడ మండలం ప్రథమ బహుమతి ప్రదీప్ కుమార్, రెండో బహుమతి జి. స్రవణిత, చిగురుమామిడి మండలం ప్రథమ బహుమతి డి. అక్షయ, రెండవ బహుమతి ఎన్ .కావ్య, భీమదేవరపల్లి మండలం ప్రథమ బహుమతి లక్ష్మీ ప్రసన్న, రెండవ బహుమతి తొట్ల మాధురి, ఎల్కతుర్తి మండలం ప్రథమ బహుమతి మాట్ల ప్రమీద, రెండవ బహుమతి అక్షయ, సైదాపూర్ మండలం ప్రథమ బహుమతి చందన, రెండో బహుమతి అఖిల పొందారు. ఈ కార్యక్రమం లో హుస్నాబాద్



వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, హుస్నాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మాజీ చిత్తారి రవీందర్, బీఎస్పీ నాయకులు ఎనగందుల శంకర్, జయసి జేఏసీ కోఆర్డినేటర్ డ్యాగల సారయ్య, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి చెప్యాల ప్రకాశ్, %జీూఎ% నాయకులు ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, ఓయూ జేఏసీ వైస్ చైర్మన్ గంపల శ్రీనివాస్, జేఏసీ నాయకులు వేముల జగదీశ్,నాంపల్లి సమ్మయ్య, కోడూరి శ్రీదేవి, గాండ్ల పద్మ ,పెట్టెం కుమారస్వామి,బీసీ ఐక్య వేదిక రాష్ట్ర నాయకులు మార్క అనిల్ గౌడ్, ఎదులాపురం తిరుపతి ,ముక్కెర సంపత్, రచయిత వడ్డేపల్లి మల్లేశం, రాజగోపాల్ రావు, లింగారెడ్డి,బుర్ర పరుశు రాం,నోముల బాలయ్య, వివిధ కళాశాల ఉపన్యాసకులు ,విద్యార్థిని విద్యార్థులు ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు..

అక్షర విజేత: హుస్నాబాద్

భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ పట్టణ ప్రజలకు రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ 1949 నవంబర్ 26 న భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం నవంబర్ 26న భారతదేశంలో రాజ్యాంగ దినోత్సవం సంవిధాన దివస్ గా జరుపుకోవడం జరుగుతుందన్నారు. ప్రజాస్వామ్యానికి ఆత్మ భారత రాజ్యాంగమని అన్నారు. ముంబైలో బిఆర్ అంబేద్కర్ విగ్రహం స్మారక చిహ్నం శంకుస్థాపన సందర్భంగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 2015 అక్టోబర్ 11 న ఈ ప్రకటన చేయగా, నవంబర్ 26 ను రాజ్యాంగ దినోత్సవంగా భారత ప్రభుత్వం 19 నవంబర్ 2015 న గెజిట్ నోటిఫికేషన్ ద్వారా ప్రకటించింది. పేద బడుగు వర్గాల కోసం అంబేద్కర్ ఎంతగానో శ్రమించారు. తన జీవితాన్ని ధారపోశారు. ఆయన జీవిత చరిత్ర ప్రతి ఒక్కరిలోనూ ఎంతో ప్రేరణ కలిగిస్తుంది. చిన్నప్పటి నుంచి అంబేద్కర్ ఎన్ని కష్టాలు పడ్డారో, కష్టపడి చదువుకుని భారత రాజ్యాంగాన్ని రూపొందించిన బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వారి ఆశయ సాధనకు భారతీయ జనతా పార్టీ, కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు బోడిగే వెంకటేష్,



ప్రధాన కార్యదర్శి పోలోజు రాజేందర్ చారీ, కార్యదర్శి వడ్డెపల్లి లక్ష్మయ్య, కోశాధికారి బుర్ర రాజు, అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ మారుపాక వివేక్, సీనియర్ నాయకులు వేముల దేవేందర్ రెడ్డి, బొనగిరి రవి, పోలోజు రవీందర్, వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్, ఆశాడపు శ్రీనివాస్, బత్తుల కుమారస్వామి, నాయకులు స్వామి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ విలువలను పెంపొందించేందుకు ప్రతి ఏటా 'రాజ్యాంగ దినోత్సవం!

అక్షరవిజేత మామడ :భారత రాజ్యాంగాన్ని స్వీకరించినందుకు గుర్తుగా ప్రతి సంవత్సరం నవంబర్ 26 న మన దేశంలో 'సంవిధాన్ దివస్' అని కూడా పిలువబడే రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భం గా ఎంపీడీఓ సుశీల్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం దేశంలోని పౌరులకు హక్కులు కల్పించిందన్నారు. ఆయన వివరిస్తూ1949 నవంబర్ 26 న భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించింది, ఇది 1950 జనవరి 26 నుండి అమలులోకి వచ్చింది.

కార్యక్రమంలో ఎంపివో హరిక్రిష్ణ, ఏపీవో శివాజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణకు సన్మానం

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన బొబ్బిలి రామకృష్ణకు యువకులు ఘనంగా సన్మానించారు. నగరంలోని ఎల్లమ్మగుట్టలోని బొబ్బిలివీధికి చెందిన యువకుడు బొబ్బిలి వినేష్ (బిట్టు) ఆధ్వర్యంలో ఇటీవల నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమించిన బొబ్బిలి రామకృష్ణకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి అఖిలేష్, బొబ్బిలి మహేష్, గట్టుకోల్ సంతోష్, ఆకుల స్వామి, తదితరులు పాల్గొన్నారు.





# ఆదిభట్ల మున్సిపాలిటీని జిహెచ్ఎంసిలో కలపొద్దు.

## బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లె శ్రీనివాస్ గౌడ్ ఆందోళన వ్యక్తం.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపాలిటీని ప్రభుత్వం జిహెచ్ఎంసి లో విలీనం చేయొద్దని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లె శ్రీనివాస్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిభట్ల గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీలో విలీనం చేసినందుకే ఇక్కడి ప్రజలు ఇబ్బందులు పడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. తీరా ఇప్పుడు మున్సిపాలిటీ నుండి జిహెచ్ఎంసిలో విలీనం చేస్తామని ప్రకటించడం చాలా విడ్డూరంగా ఉందని ఇక్కడి ప్రజలమైన మా అభిప్రాయం తీసుకోకుండా ఇష్టం వచ్చినట్లు ప్రకటించడం ఏమిటని ప్రశ్నించారు. ఆదిభట్ల ను మినహాయించి మిగతా మున్సిపాలిటీలను జిహెచ్ఎంసి లో విలీనం చేసుకోండి ఆదిభట్ల ను మాత్రం మినహాయించవలసిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పత్రిక ముఖంగా కోరారు.



# మహిళను దోచుకున్న వ్యక్తి అరెస్టు

## -వివరాలు వెల్లడించిన నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

బస్సు కోసం వేచి ఉన్న మహిళకు లిఫ్ట్ ఇస్తానని చెప్పి బంగారం దోచుకొని పారిపోయిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 19న నందిగాం కు చెందిన సార్గం గంగమణి ఆమె భర్త సుభాష్ తన కుటుంబ సభ్యులతో బోధన్ లోని తన కూతురు వద్దకు వెళ్లి, తిరిగి సాయంత్రం నందిగాం కు బయలుదేరగా తన భర్త, కొడుకు, కోడలు ఒక బైక్ పై వెళ్లినట్లు తెలిపారు. గంగామణి మాత్రం బస్సు ద్వారా బోధన్ నుంచి జానకంపేట వరకు వచ్చి యంచ వెళ్ళుటకు బాసర వైపు వెళ్ళు బస్ కోసం వేచి ఉండగా, గుర్తు తెలియని వ్యక్తి బైక్ మీద వచ్చి లిఫ్ట్ ఇస్తానని మాయమాటలు చెప్పి బైక్ ఎక్కించుకొని నందిగాం గ్రామ శివారులో బెదిరించి 2 తులల పుస్తేలతడు, ఫోన్ గుంజుకొని ఆమెను వడ్ల కుప్ప పైన నేట్టేసి యంచ పైపు పారిపోయినట్లు సిఐ శ్రీనివాస్ తెలిపారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రెండు బృందాలుగా ఏర్పడి నిందితుని కోసం సి సి కెమరాలు, కాల్ డేటా లను విశ్లేషించి బోధన్ లోని ఉత్పల్లికి చెందిన నిందితుడు పట్లోత్ శ్రీకాంత్ ను అరెస్టు చేసి, అతని వద్ద పుస్తేల తాడు స్వాధీన పరుచుకొని రిమాండ్ కి తరలించడం జరిగిందన్నారు.. ఈ కేసును ఛేధించడంలో కీలక పాత్ర పోషించిన ఎస్సైలు తిరుపతి, యాదగిరి గౌడ్, ఏఎస్ఐ గఫ్ఫార్, సిబ్బంది రాజేశ్వర్, దత్తు, రాకేష్, రాజిరెడ్డి లను నిజామాబాద్ నార్త్ రూరల్ సి ఐ శ్రీనివాస్ అభినందించారు.

# ఘనంగా డిటైలింగ్ అండ్ కార్ ఫోమ్ వాష్ ప్రారంభోత్సవం.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-



అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలో నూతనంగా స్థాపించిన హరి హర కార్ డిటైలింగ్ అండ్ కార్ ఫోమ్ వాష్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. బుధవారం ముఖ్య అతిథిగా అబ్దుల్లాపూర్ మెట్ మండల మాజీ ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్ హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హరి హర కార్ డిటైలింగ్ అండ్ కార్ ఫోమ్ వాష్ స్థాపించిన దుబ్బాక బాలయ్య, ఇరుగు యాదయ్యతో పాటు మాజీ మండల కో ఆప్షన్ గౌస్ పాషా, మాజీ ఎంపీటీసీ వెంకటేష్, అబ్దుల్లాపూర్ మెట్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బుర్ర లింగం గౌడ్, మద్ది శివ గౌడ్, రఘు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మేనకోడల్ని చంపిన మామ అరెస్టు

## -వివరాలు వెల్లడించిన నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి.

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :



డబ్బుల కోసం మేనకోడల్ని హతమార్చిన మామను నవీపేట్ పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన బుధవారం వివరాలను నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకటరెడ్డి బుధవారం వెల్లడించారు. మోస్రా గ్రామానికి చెందిన పాండవల సాగర్ తన ఇంటి నిర్మాణానికి డబ్బులు అవసరం కాగా , డబ్బుల కోసం ఈనెల 24 న మల్కాపూర్ గ్రామానికి వచ్చాడు. అక్కడ తన మేనకోడలు ఆకుల అనంత ఇంటికి వచ్చాడు. ఇంట్లో తన మేనకోడలు ఒంటరిగా ఉండడంతో వెంటనే గొంతు నులిమి హత్య చేశాడు. ఆమె ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలను తీసుకొని పారిపోయాడు. వాటిలో కొంత బంగారాన్ని బోధనలోని ముత్తూట్ ఫైనాన్స్ లో తాకట్టు పెట్టి వెళ్లిపోయాడు. హత్య కేసుగా నమోదు చేసుకున్న నవీపేట్ పోలీసులు నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టగా బుధవారం నిజామాబాద్ బస్టాండ్ వద్ద సాగర్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు. నిందితుడు వద్ద కొంత బంగారాన్ని, మొబైల్ ఫోను ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. చాకచక్యంగా కేసును ఛేదించిన నవీపేట్ ఎస్సై లు తిరుపతి, యాదగిరి గౌడ్, పోలీసులను ఏసిపి రాజా వెంకట్ రెడ్డి అభినందించారు.

# జెఆర్ఎం రిసార్ట్స్ ప్రారంభోత్సవంలో మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రం సమీపంలోని ఇండస్ట్రియల్ పార్క్ (100 ఫీట్ రోడ్‌లో) నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు జర్కొని రాజు నూతన రిసార్ట్ "జే ఆర్ ఎం రిసార్ట్స్"ను బుధవారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) ముఖ్య అతిథిగా హాజరై రాజుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బంటి యూత్ ఫోర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఐఎంఏ ఆధ్వర్యంలో రక్తహీనత పై కర పత్రాల ఆవిష్కరణ

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :
ప్రపంచ రక్తహీనత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ఆ ద్వర్యంలో డీఎంహెచ్ వో కార్యాలయంలో ప్రపంచ ఐరన్ లోప నివారణ దినోత్సవం పురస్కరించుకుని రక్తహీనత (ఎనీమియా) రకాలు, కారణాలు, లక్షణాలు నివారణ చర్యలు పైన "అవగాహన కరపత్రాలను బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిని రాజశ్రీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో ప్రజలు రక్త హీనత తో భాద పడుతున్నారని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నిజామాబాద్ వారు సేవా ధృక్పథం తో ముందుకు వచ్చి రక్త హీనత పై కరపత్రాల ద్వారా అవగాహన కల్పించడం కోసం చేస్తున్నా సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు డా. విశాల్ ఆకుల, ప్రధాన కార్యదర్శి డా. హరీష్, స్వామిలు మాట్లాడుతూ డీఎంహెచ్ వో సహాకారం తో గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య శిభిరాలు నిర్వహించి, ప్రజల్లో రక్త హీనత నివారణ గురించి అవగాహన కల్పించడానికి ఐఎంఏ ముందుంటారని అన్నారు. రక్తహీనతతో బాధపడుతున్న వారి శరీరంలోని అవయవాలు సరిగా పనిచేయకపోవడంతో వారికి అనేక అనారోగ్య సమస్యలు దరిచేరుతాయని, ఆకుకూరలు, ఖర్జూరం, బెల్లం, నల్ల నువ్వులు, తేనె, బాదం,జీడిపప్పులను తీసుకోవడం వల్ల కూడా రక్తహీనత సమస్య రాకుండా చూసుకోవచ్చునని, రక్తహీనత సమస్యకు చికిత్స కంటే నివారణ ఉత్తమ మార్గం రక్తహీనత సమస్య గల వారు ఎప్పటికప్పుడు శరీరంలోని రక్త స్థాయి పరీక్షలను చేయించుకుంటూ ఉండాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వ్యక్తులు, వైద్యులను సంప్రదించి వారి సలహామేరకు తగు జాగ్రత్తలు పాటించడం వల్ల ఈ




సమస్య బారిన పడకుండా ఉండవచ్చునన్నారు. ఈ. కార్యక్రమంలో ఐఎంఏ నేషనల్ యాక్షన్ కమిటీ చైర్మన్ డా. ఈ.రవీంద్ర రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు డా. టీ. జీవన్ రావు, డా. కొట్టూరు శ్రీశైలం, డా. అజ్జ శ్రీనివాస్, డా. రమణేశ్వర్, డా. మురళి కృష్ణా, డి ఎస్ ఓ నాగరాజు, డి హెచ్ ఈ ఘనపూర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం.

## -రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేలా అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సూచించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి ఆర్డీఓలు, ఎం.పీ.డీ.ఓలు, ఎం.పీ.ఓలతో కలెక్టర్ సి.నారాయణ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో అధికారులు, సిబ్బంది క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని, పరస్పరం సమన్వయంతో పని చేస్తూ ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన వెంటనే రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, పోస్టర్లను, ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల గోడలపై రాతలు ఉంటే తొలగించాలని ఆదేశించారు. ఏ దశలోనూ అలసత్వానికి తావు ఇవ్వకూడదని, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు అనుక్షణం జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు. నిఘా బృందాలను నియమించి, పకడ్బందీగా కోడ్ అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే చర్యలను ఎక్కడికక్కడ నిరోధించాలని, మద్యం, డబ్బు పంపకాలు, ఇతర ప్రలోభాలకు గురి చేసే వస్తువుల పంపిణీపై నిఘా ఉంచాలన్నారు. ఓటరు జాబితాను మరోమారు నిశితంగా పరిశీలించాలని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లు గమనిస్తే తమ దృష్టికి తేవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమిస్తూ, ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కల్పించేలా శిక్షణ తరగతులను ఇప్పటికే నిర్వహించడం జరిగిందన్నారు. బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రిని జాగ్రత్తగా సరి చూసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, ఎక్కడైనా సదుపాయాలు లేకపోతే యుద్ధప్రాతిపదికన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీరు, టాయిలెట్స్, ఫర్నీచర్, విద్యుత్, లైటింగ్ వంటి వసతులు ఉండేలా చూసుకోవాలని అన్నారు. సర్పంచ్, వార్డు స్థానాల



రిజర్వేషన్ ల జాబితాను మరోమారు పరిశీలించుకోవాలని, తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్ ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నామినేషన్ ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ, పోలింగ్, కౌంటింగ్ తదితర అన్ని ప్రక్రియలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణతో ముడిపడిన అంశాలపై, నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను గడువు లోపు పరిష్కరించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జెడ్పీ సీ.ఈ.ఓ కృష్ణారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సురేశ్ మోహన్, నోడల్ అధికారులు, ఆర్డీఓలు, ఎంపిడిఓలు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వర్గం త్యాగాలను కాలగర్భంలో కలిపిన మోడీ

### సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజా సాహెబ్....

### నూతన నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల హక్కులకు సంకెళ్లు....

### సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర, ఏఐటీయూసీ మండల కార్యదర్శి రంగన్న....

పత్తికొండ
పత్తికొండ:నూతన కార్మిక చట్టాలైన నాలుగు లేబర్ కోడ్ లను నవంబర్ 21న అమలు చేసిన నల్ల చట్టాలను రద్దు చేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలకి వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు బుధవారం సిఐటియు,ఏఐటియుసి, రైతు,వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నాలుగు స్తంభాలు కూడలి నందు నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సిఐటియు మండల అధ్యక్షులు గోపాల్ అధ్యక్షతన వహించగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాజా సాహెబ్, సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర, ఏఐటీయూసీ మండల కార్యదర్శి రంగన్న, మాట్లాడుతూ భారతదేశ కార్మికవర్గం సుదీర్ఘకాలం అనేక త్యాగాలు, పోరాటాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి.. వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ ను ఈ నెల 21 నుంచి మోదీ ప్రభుత్వం అమలులోకి తెచ్చినదని. గతంలో కార్మికవర్గానికి రక్షణగా ఉన్న 29 చట్టాలు నేటి నాలుగు కార్మిక స్మృతులు(కోడ్స్) కాలగర్భంలో కలిసిపోయాయని. నూతన కోడ్స్ సంఘటిత, అసంఘటిత కార్మికులకు శ్రేయస్సు, సంక్షేమం, భద్రత చేకూర్చకపోగా ఆచరణలో అవి వారి పాలిట సంకెళ్లు అవుతాయని ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు. సంపద సృష్టికర్తలైన శ్రామికులను పెట్టుబడికి బానిసలుగా మార్చుతాయని ఆశ్రిత పెట్టుబడిదారులకు లాభాలు కురిపించటమే ప్రభుత్వ లక్ష్యం అని వారన్నారు. వ్యాపారులకు పెట్టుబడిదారులకు బడా కంపెనీ దారులకు ఈ కోడ్స్ ధ్యేయంగా సులభతరం అని ప్రభుత్వం ఉద్దేశం. అంటే పాత చట్టాలలో కార్మికులకు రక్షణగా ఉన్నవాటిని తొలగించడాన్ని కార్మికుల హక్కులు హరించడమేనని ఎవరికైనా సులభంగా అర్థమవుతుందని ఐదేళ్లుగా ఈ చట్టాలను నిర్వీర్యం చేయాలని చూస్తున్న మోదీ ప్రభుత్వం అప్పటి నుంచి కార్మికుల ఆగ్రహ జ్వాలలకు భయపడి వెనుకడుగు వేసిందని కానీ, బిహార్ ఎన్డీఏ కూటమికి అత్యధిక మెజార్టీ రావడంతో కేంద్రంలో కార్పొరేట్ అనుకూల విధానాల అమలు వేగవంతమైందని వెంటనే ఈ నాలుగు లేబర్ కోడ్లనురద్దుచేసి 29 చట్టాలను అమలు పరచాలని వారు డిమాండ్ చేశారు. ఈ




కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు రంగారెడ్డి, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు నెట్టికంటయ్య, సిపిఎం రైతు సంఘం నాయకులు కారప్ప, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు జై, హమాలి వర్కర్ సీనియర్ నాయకులు ఉరుకుందు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మంజు, రంగనాథ్, డివైఎఫ్ఐ నాయకులు దూదెకొండ కోడం దుగ్గెన్న, డి. అల్లిపిర, ప్రజానాట్య మండలి జిల్లా నాయకులు పెద్ద కాశన్న, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నరసన్న, భుజులు, ఎంపీటీసీ పెద్ద వీరన్న, ఏఐటీయూసీ నాయకులు కృష్ణ, గుండు భాష, మాదన్న రైతు సంఘం నాయకులు ఉమాపతి, ఎం. కారన్న, తదితరులు పాల్గొన్నారు.



# భారత రాజ్యాంగ ప్రవేశిక కార్యక్రమం నిర్వహించిన అదనపు పోలీస్ కమీషనర్లు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :
76వ భారత రాజ్యాంగ ప్రవేశిక సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య ఆదేశానుసారం అదనపు డి.సి.పి (అడ్మిన్ ) బస్వారెడ్డి, అదనపు డి.సి.పి ( ఎ.ఆర్ ) రామ చందర్ రావు భారత రాజ్యాంగ ప్రవేశిక" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు డిప్యూటి కమీషనర్ లు మాట్లాడుతూ రాజ్యాంగ ప్రవేశిక గురించి క్షుణ్ణంగా వివరించారు. తదుపరి సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యాక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్స్ తిరుపతి (వెల్ఫేర్), సతీష్ (హోమ్ గార్డ్స్ ), ఆఫీస్ సూపరింటెండెంట్లు బషీర్, భరోసా సెంటర్ సిబ్బంది, పోలీస్ కార్యాలయ సిబ్బంది,ఆర్మ్డ్ రిజర్వ్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది, సి.సి.ఆర్.బి సిబ్బంది, పోలీస్ కంట్రోల్ రూమ్, ఐ.టీ కోర్ సిబ్బంది, కమ్యూనికేషన్స్ సిబ్బంది, హోమ్ గార్డ్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# భారత రాజ్యాంగ దినోత్సవ వజ్రోత్సవాల రథయాత్ర.

## -అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి రథయాత్ర ర్యాలీని ప్రారంభం




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :
భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవ వజ్రోత్సవాలను పురస్కరించుకొని భారతీయ సంవిధాన్ ప్రచారక్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హంధాన్, నుడా చైర్మన్ కేశ వేణు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నరాల రత్నాకర్, ధర్మపురి సంజయ్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పూలాంగ్ చౌరస్తాలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళులు అర్పించారు. అనంతరం భారతీయ సంవిధాన్ ప్రచారక్ దళ్ వ్యవస్థాపక అధ్యక్షులు రాపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చిలుక శ్రీనివాస్, రథయాత్ర కో కన్వీనర్లు మల్యాల గోవర్ధన్, సఖి విజయ్, ప్రభంజన్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రథయాత్ర వాహనాన్ని గడుగు గంగాధర్, తాహెర్ బిన్ హందాన్ లు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆవిర్భావ వజ్రోత్సవ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. హమారా భారత్, హమారా సంవిధాన్ ప్రపంచంలోకెల్లా అత్యంత ఆచరణీయమైన రాజ్యాంగం అని అన్నారు. నేటి పరిస్థితుల్లో భారత రాజ్యాంగం అత్యంత ప్రమాదంలో ఉందని,దానిని కాపాడుకునే బాధ్యత మనపై ఉందని అన్నారు

# నీలకంఠేశ్వర్ ఆలయంలో టీపీసీసీ చీఫ్ పూజలు





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :
నిజామాబాద్ నగరంలోని కంఠే శ్వర్ సమీపంలోని నీలకంఠేశ్వర్ ఆలయంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం పరిసరాల్లో ఆయన పర్యటించి ఆలయ వైభవం, అభివృద్ధి వివరాలను అర్చకులను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు అర్చకులు టీపీసీసీ చీఫ్ కి ఆలయ అర్చకులు, దేవాలయాధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అధికారులు మహేష్ కుమార్ గౌడ్ ను సత్కారించారు.

# రాజకీయ ఆర్థిక సాంఘిక లక్ష్యాలకు రాజ్యాంగం ఓ దిక్సూచి

రేపల్లె
దేశానికి రాజకీయ, ఆర్థిక , సాంఘిక లక్ష్యాలను సమానత్వాన్ని సాధించటం కోసం వక్రీకరణలకు తావు లేకుండా సూటిగా దిశా నిర్దేశం చేసే ఒక రాజ్యాంగం కావాలనే లక్ష్యంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి భారతదేశానికి అందించిన ఘనత ఆయనకే దక్కిందని వి సి కె రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. జే. విద్యాసాగర్ అన్నారు. బుధ వారం సాయంత్రం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ వద్ద రాజ్యాంగ ఆమోద దినోత్సవ సభ జరిగింది. ఈ సందర్భంగా సభలో విద్య సాగర్ మాట్లాడుతూ దేశంలోని ఒక వర్గం ప్రజలు మరో వర్గం మీద చలాఎంచటానికి వీలు లేకుండా, దోపిడీ చేయడానికి అవకాశము లేకుండా అన్ని రంగాల్లో సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం పరిడవిల్లే సమాజ నిర్మాణానికి ఆ రాజ్యాంగం మార్గదర్శి అయిందన్నారు. వి సి కె పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు రేగులగడ్డ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రపంచ దేశాల చరిత్రలను, తత్వ శాస్త్రాలను, నాగరికతను, రాజ్యాంగాలను అధ్యాయనం చేసిన అపారమైన అనుభవంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించి పరిపాలనకు దిక్సూచిగా రాజ్యాంగం సూచిస్తుందన్నారు. ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నిర్వాహణ కమిటీ అందె శ్యామ్, వి సి కె పార్టీ నాయకులు చెరుకూరి లక్ష్మణరావు, ఎంబేటి జయరాజ్, బొంతు రమణ, మిడసల ఆదినారాయణ, కూరపాటి మాణిక్యరావు, టి వెంకట్, బత్తుల నాగరాజు,నున్నా అరవింద్, ఇమ్మిడిశెట్టి సుభాషిని, గుర్రముచ్చు విజయరాజు, కట్టా నరసింహా, అల్లపు నీలాంబరం, చందోలు సురేష్, ఎడ్ల సత్య తదితరులు పాల్గొన్నారు.



# కందుకూరు ను ప్రకాశం జిల్లాలో కలిపిన కూటమి ప్రభుత్వంకు ధన్యవాదములు

**-కందుకూరు ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఘనత ఇంటూరి నాగేశ్వరరావుదే**

**-నాడు 56 రోజులపాటు నిరసన దీక్షలు తో పాటు వివిధ నిరసనలు చేసిన పట్టించుకోని వైకాపా ప్రభుత్వం**

**-బెజవాడ ప్రసాద్, జే ఏ సి కన్వీనర్**

కందుకూరు,
కందుకూరు ను ప్రకాశం జిల్లాలో కలపాలన్న ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష ను నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వం, కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు దేనని కందుకూరు జే ఏ సి కన్వీనర్ బెజవాడ ప్రసాద్ అన్నారు, రాష్ట్రం లో వైసీపీ ప్రభుత్వం అడ్డగోలుగా చేసిన జిల్లాల పునర్విభజన ను సరిచేసే కార్యక్రమం లో భాగం గా కొత్త జిల్లాల ఏర్పాటు, కొన్ని నియోజక వర్గాలను జిల్లాల నుండి మార్పులు చేయుటకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న నేపధ్యం లో కందుకూరు ప్రాంత ప్రజల ఆకాంక్షకు విరుద్ధంగా 56 రోజులు నిరసన దీక్షలు, 3 రోజులు ఆమరణ దీక్ష, కాగడా ప్రదర్శనలు, హైవే దిగ్బంధం, బంద్ లు, ప్రభుత్వ కార్యాలయాల మూసివేతలు ఎన్నివిధాలా నిరసన వ్యక్తం చేసినా నిరంకుశంగా జగన్ రెడ్డి ప్రభుత్వం నెల్లూరు జిల్లాలో కలిపిన కందుకూరును తిరిగి ప్రకాశం జిల్లా లో కలుపుటకు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, జే ఏ సి లోని పార్టీలు, ప్రజాసంఘాల విజ్ఞప్తి మేరకు మంత్రి వర్గ ఉపసంఘం చేసిన సిఫార్సు కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమోదం తెలపడం కందుకూరు ప్రాంతం పైన, ప్రజల పైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, మంత్రి నారా లోకేష్ కు ఉన్న చిత్త శుద్ధికి నిదర్శనం అని బెజవాడ ప్రసాద్ అన్నారు, గతం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువగళం పాదయాత్ర కందుకూరు వచ్చిన సమయం లో నారా లోకేష్ హామీ ఇచ్చిన నేపధ్యంలో కందుకూరు ను ప్రకాశం జిల్లాలో కలుపుటకు నిర్ణయం అయిన నేపధ్యంలో కొన్ని ప్రసార మాధ్యమాల్లో నెల్లూరు జిల్లా నాయకులు కందుకూరు ను నెల్లూరు జిల్లాలో ఉంచే విధంగా ఒత్తిడి తెస్తున్నారు అని వార్తలు వస్తున్న నేపధ్యం లో ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష అయినటు వంటి కందుకూరు ను ప్రకాశం జిల్లా లో ఎటువంటి ఒత్తిడులకు తలొగ్గకుండా కలపాలని కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తన శక్తి మేరకు తీవ్ర కృషిచేసి కందుకూరు ను ప్రకాశం లో కలిపేలా ఒత్తిడి తీసుకురావడం, జే ఏ సి లోని అన్ని పక్షాలను ఈ సమస్యపై దృషి సారించేలా చేయడం ఆయన పని తీరుకు నిదర్శనం అని కొనియాడారు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే అతిపెద్ద రెవిన్యూ డివిజన్ అయిన కందుకూరు ను నెల్లూరు జిల్లాలో కలిపి అతి చిన్న రెవిన్యూ డివిజన్ గా వైసీపీ ప్రభుత్వం మార్చిందని, దాని ఫలితం గా చాలా డివిజన్ ఆఫీసులు కావలి కి వెళ్ళాయని, కోర్టులో కొంతభాగం



సింగరాయకొండ కు తరలిందని వాటి ఫలితంగా జనాభా రాకపోకలు తగ్గి పలు రకాల వ్యాపారాలు దెబ్బతిన్నాయని, జిల్లా కేంద్రం 120 కిలోమీటర్ల దూరంలో ఉన్నందువల్ల ప్రజలు, ఉద్యోగులు తీవ్ర అవస్థలు పడ్డారని కూటమి ప్రభుత్వం కందుకూరు ను ప్రకాశం జిల్లాలో కలపాలని తీసుకున్న నిర్ణయం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని, వైసీపీ ప్రభుత్వం, జగన్ రెడ్డి కందుకూరు ప్రజలను వంచిస్తే కూటమి ప్రభుత్వం పెద్దలు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్, ఇంటూరి నాగేశ్వరరావు లు ప్రజలకు న్యాయం చేశారని మీ అందరికీ ఈ ప్రాంత ప్రజలు ఎల్లవేళలా కృతజ్ఞులై ఉంటారని జే ఏ సి కన్వీనర్ బెజవాడ ప్రసాద్ అశాభావం వ్యక్తం చేశారు.

# గుడ్లూరు హైస్కూల్లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

గుడ్లూరు, : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు అధ్యక్షత వహించగా ఉపాధ్యాయులు వి. మురళి, రవీంద్రారెడ్డి బి .వి .ఎల్. ఎన్ .మూర్తి, పిడి మాల్యాద్రి మరియు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఏ శ్రీనివాసరావు మరియు ఇతర ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు .సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఏ శ్రీనివాసరావు గారు విద్యార్థులతో బాల సంసద్ కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థుల ఉపాధ్యాయుల మనలను పొందారు .విద్యార్థులతో మాక్ పార్లమెంట్ నిర్వహణ చేయడం వల్ల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అంతేకాకుండా రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని వ్యాసరచన, వక్తృత్వం, పోస్టర్ మేకింగ్ ,క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకి బహుమతి ప్రదానం చేయడం జరిగింది.



# శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి ఆలయానికి చల్లా మధు రూ 25116/-లు విరాళం



కందుకూరు,
కందుకూరు గ్రామదేవత ఆదిపరాశక్తి శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి ఆలయ అనివేటి మండప నిర్మాణపనులు వేగంగా జరుగుతున్నవి. భక్తులు తమకు తోచిన విధంగా అనివేటి మండపం నిర్మాణానికి విరాళాలు అందజేస్తున్నారు. బుధవారం కందుకూరు వాస్తవ్యులు చల్లా మధుసూదన రావు ధర్మపత్ని రమాదేవి వారి తండ్రి చల్లా రామయ్య జ్ఞాపకార్ధం రూ 25116/-లు విరాళాన్ని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు పిటికీటి వెంకటేశ్వర్లు, మంచిరాజు మురళి మోహన్ కి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి ఆలయ నిర్మాణానికి సహకరించిన భక్తులకు వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు.

# రామిరెడ్డి త్వరగా కొలుకోవాలి అని తిరుమలలో పూజలు చేసిన చిదేళ్ల కిషోర్ గుప్తా





కావలి,
కావలి మాజీ ఎమ్మెల్యే మరియు కావలి వైస్సార్సీపీ ఇంచార్జ్ "రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి" బైపాస్ సర్జరీ నుండి త్వరగా కోలుకొని ఆయురారోగ్యాలతో అతి త్వరలో ప్రజా జీవితంలోకి రావాలని ఆ భగవంతుడు ఆయనకు మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని తిరుమలకి వెళ్లి "శ్రీ వెంకటేశ్వర స్వామి"ని దర్శించుకొని వారు ఆరోగ్యంతో ప్రజా సేవలో పాల్గొనాలి అని కోరుకున్న కావలి ఆర్యవైశ్య ప్రముఖులు,వాణిజ్యవిభాగంఅధ్యక్షులు..చిదేళ్ల కిషోర్ గుప్తా తెలిపారు.

---

# పోరాటం నుండి ప్రగతివరకు

# రైతు ధుమ్మల వనిత విజయగాధ



## ప్రకృతి వ్యవసాయంలో సహనం పట్టుదల మార్పుకు చిహ్నాం వనిత



ఒంగోలు,
ప్రకాశం జిల్లాలోని నాగులుప్పలపాడు మండలానికి చెందిన పోతవరం గ్రామం రైతురాలు ధుమ్మల వనిత (వయస్సు 40 సంవత్సరాలు), ప్రకృతి వ్యవసాయంలో చేసిన ప్రయాణం ఓ సహనానికి, పట్టుదలకు మరియు మార్పుకు చిహ్నంగా నిలిచింది.
2021 సంవత్సరంలో నాగులుప్పలపాడు మండలానికి చెందిన పోతవరం గ్రామం రైతురాలు ధుమ్మల వనిత తన 2.20 ఎకరాల వర్షాధార భూమిలో ప్రకృతి వ్యవసాయం ప్రారంభించారు. అప్పటి వరకు రసాయనిక వ్యవసాయం చేస్తూ జీవనాధారాన్ని కొనసాగించారు. అదే సంవత్సరంలో రైతు ఎస్. శ్రీనివాస రెడ్డి ప్రోత్సాహంతో ప్రకృతి వ్యవసాయంలో అడుగు పెట్టారు. కానీ మొదటి పంటలో దిగుబడి తక్కువగా రావడం వలన నిరాశ చెంది, తాత్కాలికంగా ప్రకృతి వ్యవసాయం నిలిపివేశారు.
అయితే ఆరునెలల తరువాత యూనిట్ ఇన్‌ఛార్జ్ శ్రీరామ్ ఆమెను మరల కలసి ప్రోత్సహించి, పంటలో పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆయన మాటపై విశ్వాసం ఉంచి, వనిత అర్ధ ఎకరాలో మిర్చి పంటను ప్రకృతి పద్ధతిలో సాగు చేశారు. సీడ్ టు సీడ్ మార్గదర్శకత్వం మరియు క్రమం తప్పని పర్యవేక్షణతో, ఆమె కేవలం 0.50 ఎకరాలో 20 క్వింటాళ్ల మిర్చి దిగుబడి సాధించారు. ఇది ఆమె జీవితాన్ని మార్చేసిన ఘట్టమైంది. ఆ విజయానంతరం ఆమె తన మొత్తం 2.20 ఎకరాల భూమిని పూర్తిగా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలోకి మార్చారు.2025 ఖరీఫ్ సీజన్‌లో ఆమె ఒక ఎకరాలో రెడ్‌గ్రామ్ (కంది) ప్రధాన పంటగా, మొక్కజొన్నను అనుబంధ పంటగా మరియు బీరకాయ, దోసకాయ, బెండకాయ, చుక్కుడు, ఆముదం, సూర్యకాంతి, ముల్లంగి వంటి జీవ వైవిధ్య పంటలను సాగు చేస్తున్నారు.2025 ఖరీఫ్ సీజన్‌లో మెంథో తుఫాన్ వలన చాలా మంది రైతుల పంటలు దెబ్బతిన్నప్పటికీ, వనిత ప్రకృతి వ్యవసాయ పద్ధతులు (%ళావీణా% మరియు జీవ వైవిధ్య పంటల కలయిక) వల్ల ఆమె పొలం రక్షితమైంది. ఇతర రైతులు నష్టపోయిన చోట, వనిత ప్రతీ పంట నుండి కొంత ఆదాయం పొందుతూ సీజన్‌ను విజయవంతంగా కొనసాగిస్తున్నారు.
ఇప్పటి వరకు ఆమె మొత్తం ఆదాయం రు.53,460, ఖర్చు రు.8,500, %దీ.జ%. రేషియో 6.29, అంటే ప్రతీ రూపాయి పెట్టుబడికి 6.29 రూపాయల లాభం వచ్చినట్లుగా ఉంది. ఇది ప్రకృతి వ్యవసాయ పద్ధతుల బలం మరియు స్థిరత్వాన్ని స్పష్టంగా చూపిస్తుంది.

**మార్పు - ఆత్మవిశ్వాసం మరియు ధైర్యానికి ప్రతీక:**
మొదటి ప్రయత్నంలో నిరాశను ఎదుర్కొని, తర్వాతి సారి అద్భుత విజయాన్ని సాధించిన వనిత గారు ఇప్పుడు గ్రామంలో ఆదర్శ రైతురాలిగా నిలిచారు. ప్రకృతి వ్యవసాయంతో ఆమె ఖర్చులు తగ్గి, పంటల వైవిధ్యం పెరిగి, ఆర్థికంగా బలపడింది. ప్రతి పంట చక్రంతో ఆమె మరింత నమ్మకంగా, స్వావలంబనగా మారుతున్నారు.తన అనుభవం, విజయం ద్వారా వనిత ఇప్పుడు తన మహిళా సంఘం మరియు గ్రామ సమాఖ్యలోని ఇతర రైతురాళ్లకు ప్రేరణగా నిలుస్తున్నారు.ఆమె ప్రయాణం చెబుతున్న సత్యం ఏంటంటే ం సరైన మార్గదర్శకత్వం, పట్టుదల, సహనం ఉంటే ప్రకృతి వ్యవసాయం కేవలం ఒక పద్ధతి కాదు ం అది ఒక సాధికారత ఉద్యమం.



# కూటమి ప్రభుత్వంలో వ్యవసాయానికి పండుగే

## - రైతుల భవిష్యత్తు బాగుండేలా పథకాలు

## -గుండ్లపాలెంలో రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు







గుడ్లూరు, :
ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వంలో రైతుకు ప్రతిరోజు పండుగేనని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావు అన్నారు.రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా గుడ్లూరు మండలం గుండ్లపాలెం గ్రామంలో బుధవారం ఆయన పర్యటించారు. రైతుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించి కరపత్రాలు అందించారు. ఎమ్మెల్యే నాగేశ్వరావు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చిన విధంగా అన్నదాత సుఖీభవ నిధులను సకాలంలో రైతులకు విడుదల చేసామని పేర్కొన్నారు. ఆధునిక వ్యవసాయ పరికరాలను సబ్సిడీపై అందిస్తున్నామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు అందించిన పథకాలు, సబ్సిడీలు, ఇతర వివరాలతో కూడిన కరపత్రాలను రైతులకు ఎమ్మెల్యే స్వయంగా అందించారు. వైసీపీ ప్రభుత్వం లాగా రైతులను మోసం చేయకుండా, వ్యవసాయ రంగంలో లాభాలు వచ్చేలా కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, గుడ్లూరు పిఎసిఎస్ చైర్మన్ దామా వెంకటేశ్వర్లు, గుడ్లూరు గ్రామ టిడిపి అధ్యక్షులు ఉన్నం వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు రావూరి వేణుగోపాల్, గుడ్లూరు మండల వ్యవసాయ అధికారి రవి కుమార్, గుండ్లపాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు జొన్నలగడ్డ రమేష్, పార్టీ నాయకులు బబ్బూరి నాగేశ్వరరావు మరియు గ్రామ పార్టీ అనుబంధ సంఘ సభ్యులు, వి ఏ ఏ సౌభాగ్య పాల్గొన్నారు...



## కదిరి బాబురావు నూతన భవన శంకుస్థాపన మహోత్సవంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల...



కనిగిరి టౌన్,
కనిగిరి పట్టణంలోని పామూరు రోడ్డు లో హెరిటేజ్ పాల డైరీ ఎదురుగా మాజీ ఎమ్మెల్యే ,విశాఖపట్నం పార్లమెంట్ వైసీపి పరిశీలకులు కదిరి బాబురావు నూతన భవన శంకుస్థాపన మహోత్సవంలో పాల్గొన్న కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ అనంతరం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని కదిరి బాబురావు కి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్ గఫార్,వైఎం ప్రసాద్ రెడ్డి,మడతల కస్తూరి రెడ్డి, ఓకే రెడ్డి, కల్లూరి రామిరెడ్డి, యక్కంటి శ్రీనివాసులు రెడ్డి,పాలగుల్ల మల్లికార్జున రెడ్డి,సూరసాని మోహన్ రెడ్డి,గట్ల విజయభాస్కర్ రెడ్డి,కటికల వెంకటరత్నం,భువనగిరి వెంకటయ్య, మితికల గురవయ్య,షేక్ ఖాదర్బాషా, దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి, సిరుప గోవర్ధన్ రెడ్డి, పులి శాంతి, తమ్మనేని సుజాత, దేవకి సత్యవతి, రాచపూడి మాణిక్యరావు, గూడూరి అబ్రహం లింకన్, చింతం శ్రీనివాసులు,మూలే గోపాల్ రెడ్డి,డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ , డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, వాకమళ్ళ రాజశేఖర్ రెడ్డి,ఉడుముల మధుసూదన్ రెడ్డి,సూరసాని నరసారెడ్డి,షేక్ ఫయాజ్,పులి శ్రీనివాసులు రెడ్డి,షేక్ జిలాని,అచ్చాల శ్రీనివాసరెడ్డి, ముల్లంగి శ్రీనివాసరెడ్డి, మూలే మాల కొండారెడ్డి, యర్రబల్లి దేవరాజ్,కంటు గురవయ్య,వేశపోగు గురు ప్రసాద్, మందాడి కృష్ణా రెడ్డి,షేక్ రెహమాన్, దాసరి మురళి, షేక్ రహీం భాష,రాచర్ల నరేష్, ముత్యాల ప్రతాప్,అరుణోదర్, షేక్ పోలిచర్ల రహీం భాష, షేక్ నాగూర్ వలి, మన్నేపల్లీ పెద్దన్న, బసవి శేఖర్, చెరుకుపల్లి రాధాకృష్ణారెడ్డి, వీరంరెడ్డి సురేష్ బాబు, బొట్టు శ్రీను, మిట్ట రమేష్ రెడ్డి, దాదిరెడ్డి మాలకొండ రెడ్డి, పలుకూరి భాస్కర్, కోడిపిల్ల ఆంజనేయులు, బేరీ తిరుపతి రెడ్డి, పచ్చ వెంకటసుబ్బయ్య చౌదరి, సంగిశెట్టి శ్రీనివాస్, షేక్ ఖాజా , పాలగుల్ల సూర్యనారాయణ రెడ్డి తదితర పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## భీమవరం జడ్పీహెచ్ఎస్ స్కూల్‌లో 76 వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

ఉలవపాడు, , నవంబర్ :-26
ఉలవపాడు మండల, భీమవరం జడ్పీహెచ్ఎస్ స్కూల్లో 76వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు బండి సుబ్బారావు ఆధ్వర్యం లొ ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, భారతరత్న, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులచే భారత రాజ్యాంగ పీఠికను చెప్పించారు. అనంతరం ఉపాధ్యాయులు ప్రసంగాలలో భారత రాజ్యాంగం గురించి పీఠిక యొక్క విశిష్టత గురించి వివరించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ ప్రపంచ రాజ్యాంగాలలో అత్యంత విశిష్టమైనదని రాజ్యాంగం వల్లనే సంక్లిష్టమైన సామాజిక సంస్కృతి కలిగిన భారతదేశంలో అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని ఈ గొప్పతనం అంతా బాబాసాహెబ్ అంబేద్కర్ అని వివరించారు. అనంతరం విద్యార్థులు ప్లాస్టిక్ భూతం పై ప్రదర్శించిన స్కిట్ విద్యార్థులు ను ఉపాధ్యాయులను ఆలోచింపచేసే విధంగా ఉంది. అనంతరం భారత రాజ్యాంగ దినోత్సవం పై ఎస్సే రైటింగ్, డిబేటింగ్. నిర్వహించడం జరిగింది. గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. అనంతరం విద్యార్థులకు స్వీట్స్ హాట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివరావు, అంకయ్య,శ్రీధర్, మస్తాన్ వలి, హేమలత, సుబ్బారావు మరియు సిబ్బంది పాల్గొనగా కార్యక్రమం మేడికొండ భాస్కర్ పరివేక్షించారు

## 'రైతన్నా-మీకోసం' కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



కావలి,
బోగోలు మండలం జక్కేపల్లి గూడూరులో బుధవారం జరిగిన 'రైతన్నా - మీకోసం' కార్యక్రమంలో కావలి నియోజకవర్గ ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ప్రాంతంలోని ప్రతి రైతును వ్యక్తిగతంగా కలుసుకుని వారి సమస్యలు,అవసరాలు,అభిప్రాయాలను తెలుసుకోవడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి గ్రామంలో ముఖ్యమంత్రి సందేశ పత్రాలను రైతులకు అందజేశారు.రైతులతో నేరుగా మాట్లాడిన సందర్భంగా,కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి చేపడుతున్న పథకాలు, సబ్సిడీలు,సహాయ కార్యక్రమాలపై రైతులకు వివరంగా తెలియజేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో రైతులు ఈసారి ఎంతో సంతృప్తిగా,ఆనందంగా ఉన్నారు.సోమశిల ప్రాజెక్ట్ నుంచి నీరు పుష్కలంగా అందడం రైతులకు గొప్ప అదృష్టం" అని ఎమ్మెల్యే అన్నారు."రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం. కావలి నియోజక వర్గంలో యూరియాకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం పూర్తిగా పర్యవేక్షణ చేస్తోంది. రైతుల అభివృద్ధే మా లక్ష్యం" అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, టిడిపి పార్టీ నాయకులు, స్థానిక కార్యకర్తలు, గ్రామస్థులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రైతులు ఎమ్మెల్యే గారి పర్యటనపై సంతోషం వ్యక్తం చేస్తూ, తమ ప్రాంతానికి మరింత అభివృద్ధి చర్యలు కొనసాగించాలని కోరుకున్నారు.





# అంతర్జాతీయ రాయబారిగా డాక్టర్ పి సి ఆదిత్య

## -పి.సి ఆదిత్య ను అభినందిన డా.పాదర్తి




కావలి,
ప్రపంచ పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా పనిచేస్తున్నటువంటి శ్రీలంకకు చెందిన టి. బి. సి. ఇంటర్నేషనల్ ఎన్విరాన్మెంట్ సంస్థ వారు తెలుగు సినీ రంగానికి చెందిన విలక్షణ దర్శకుడు నటుడు డాక్టర్ పి .సి ఆదిత్యను పర్యావరణ రాయబారిగా నియమిస్తూ సంస్థ అధినేత డాక్టర్ బి ఎం.యు వాయిస్ పిసిఆదిత్య కు శుభాకాంక్షలు తెలియజేశారు. సినీ రంగంలో నిత్య ప్రయోగశిలి. డాక్టర్ పి.సి ఆదిత్య దర్శకత్వం వహించిన అనేక చిత్రాలలో లఘు చిత్రాలలో ప్రకృతి పర్యావరణానికి ప్రాధాన్యతనిస్తూ సమాజానికి సందేశాన్ని ఇస్తూ ఎన్నో చిత్రాలను సమాజానికి అందించారు. ఇంకా స్థలతీస్తున్నటువంటి చిత్రాలలో పర్యావరణ పరిరక్షణ కథ అంశాలుగానే నిర్మిస్తున్నారు. వీటన్నిటిని పరిశీలించిన శ్రీలంకకు చెందిన టీబీసీ ఇంటర్నేషనల్ ఎన్విరాన్మెంట్ వారుఆదిత్యను తమ పర్యావరణ సేవా సంస్థ ద్వారా భారతదేశానికి గాను పర్యావరణ రాయబారిగా నియమించారు. ఈ సందర్భంగా డాక్టర్ పి.సి ఆదిత్య స్పందిస్తూ తన సినీజీవితంలో ఈ పర్యావరణ రాయబారి పాత్ర తనకు మరింత ఉత్సాహాన్ని ఉత్తేజాన్ని కలిగించిందని భవిష్యత్తులో మరిన్ని సందేశాత్మక పర్యావరణ చిత్రాలను సమాజానికి అందిస్తానని హామీ ఇచ్చారు. అంతర్జాతీయ రాయబారిగా పిసి ఆదిత్య నియమించడం పట్ల వారి అభిమాని, శిష్యులు శ్రేయోభిలాషులు అయిన కావలి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు, వరల్డ్ ఆర్యవైశ్య మహాసభ సభ్యులు డా.పాదర్తి నాగరాజు పి. సిఆదిత్య ను. అభినందించి,శుభాకాంక్షలు తెలియజేశారు.

## లక్ష్మీపురం గ్రామంలో అయ్యప్ప స్వామి మహా అంబలం పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే







కావలి
కావలి మండలం అన్నగారి పాలెం పంచాయితీ లక్ష్మీపురం గ్రామంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా అంబలం పడిపూజ కార్యక్రమంలో కావలి నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు శ్రీ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు అయ్యప్ప స్వామివారిని దర్శించుకుని, భక్తులతో కలిసి పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్వామివారి కృపతో కావలి నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శరణు ఘోషలతో కార్యక్రమాన్ని భక్తి సంపన్నంగా మార్చారు.గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గారిని ఘనంగా ఆహ్వానించి, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## వివాహ కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి





కందుకూరు, :
కందుకూరు మండలం, పెద్ద ఓగూరు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మద్రిపూడి కొండయ్య కుమార్తె రమ్య వివాహ సందర్భంగా బుధవారం మధ్యాహ్నం పెండ్లి కుమార్తె ఇంటి వద్ద జరిగిన నలుగు కార్యక్రమానికి హాజరై రమ్యను ఆశీర్వదించిన కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు.ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు నార్నె రోశయ్య, అల్లం వెంకటేశ్వర్లు, పచ్చవ తిరుపతిస్వామి, అత్తంటి శ్రీహరి నాయుడు పాల్గొన్నారు..వలేటివారిపాలెం మండలం నూకవరం గ్రామంలో అత్తంటి నరసింహం కుమారుడు మహేష్, భూమిక వివాహ కార్యక్రమానికి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు..

## సోమేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే





కావలి, బీ
బోగోలు మండలం సోమేశ్వరపురం గ్రామంలోని శ్రీ కామాక్షి తాయి సమేత సోమేశ్వర స్వామి ఆలయంను ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సందర్శించారు. ఆలయ అధికారులు, అర్చకులు, గ్రామస్తులు ఎమ్మెల్యే ని ఘనంగా స్వాగతించారు.ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొనిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి,కావలి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారినిప్రార్థించారు.తరువాత ఆలయంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఆలయ అధికారులు, గ్రామస్తులతో చర్చించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రాధాకృష్ణ, బోగోలు మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు,నాగులవరం సొసైటీ అధ్యక్షులు,చిలకపాటి వెంకటేశ్వర్లు,మాజీ సర్పంచ్ కొమ్మి కిష్టయ్య,ఎర్రం వెంకటేశ్వర్ రెడ్డి, ముల్లంగి మధు,పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు..

# నూతన దేవాలయ శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు








గుడ్లూరు, మండలంలోని గుండ్లపాలెం గ్రామంలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానం పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం బుధవారం వైభవంగా జరిగింది. గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి విచ్చేసిన కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకి గ్రామ ప్రజలు, మహిళలు, పార్టీ నాయకులు మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. తదుపరి నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గ్రామ పెద్దలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యంత పురాతనమైన భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దేవస్థాన పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగస్వామ్యులు కావడం నాకు ఎంతో ఆనందంగా ఉందని, ఆది దంపతులైన పార్వతీ పరమేశ్వరుల ఆశీస్సులు గుండ్లపాలెం గ్రామ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ఆలయ పునర్నిర్మాణం నిర్విఘ్నంగా, విజయవంతంగా కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు గుడ్లూరు



మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు జొన్నలగడ్డ రమేష్, బొబ్బారి నాగేశ్వరరావు మరియు గ్రామ పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 76వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా వైసీపీ కార్యాలయంలో కార్యక్రమం.

కందుకూరు,

భారత సార్వభౌమ,గణతంత్ర, లౌకిక,ప్రజాస్వామ్య, సౌభ్రాతృత్వ, సామ్యవాద రాజ్యాంగాన్ని ఆమోదించుకొని 76 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కందుకూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత 76వ రాజ్యాంగ ఆమోద దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగినది. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ కుల మత ప్రాంత భేదాలు లేకుండా సమాన హక్కులు బాధ్యతలను కల్పించిందని స్వేచ్ఛ సమానత్వం తో పాటు భావ ప్రకటన స్వేచ్ఛను అందించిందని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగ విలువలను తొక్కిపెట్టి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని వ్యక్తిగత కక్ష సాధింపుదోరణలకు పాల్పడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కనీసం ప్రజాస్వామ్య హక్కులకు విలువ కూడా లేకుండా పోయిందని ఈ సందర్భంగా రాజ్యాంగం కల్పించిన హక్కులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గణేశం గంగిరెడ్డి, ముప్పవరపు కిషోర్, షేక్ రఫీ,రావులకొల్లు బ్రహ్మానందం, గేరా మనోహర్, వల్లూరి కోటేశ్వరరావు,నన్నం పోతురాజు,పాశం కొండయ్య ,యరమాల నాగభూషణం, తల్లపనేని గోపి, చెక్కా సింగయ్య, కూరపాటి వెంకట్రామిరెడ్డి, ద్రోణాదుల చైతన్య, షేక్ రహీం, శ్రీరామ కుమారస్వామి, షేక్ అబ్దుల్ కలాం,




షేక్ రిజ్వాన్, జంగిలి సుబ్బారావు, శ్రీరామ. చిన మాల కొండయ్య మల్లెబోయిన. శివకృష్ణ,షేక్ సుల్తాన్, హరిబాబు, తుల్లూరి ఆదిలక్ష్మి, దేవరకొండ ఆదిలక్ష్మి, తన్నీరు ధరణి తదితరులు పాల్గొన్నారు. ముందుగా రాజ్యాంగ రూపకర్త భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## జన్మదినం సందర్భంగా రహదారికి అడ్డుగా ఉన్న చిల్ల చెట్లు తొలగించిన ఉపాధ్యాయుడు కశెట్టి జగన్

తర్లుపాడు

: మండల కేంద్రం నుండి మార్కాపురం పట్టణానికి వెళ్లే ప్రధాన రహదారిపై ప్రయాణికులకు రాకపోకలు కష్టతరంగా మారిన తరుణంలో, తర్లుపాడు గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు, సామాజిక సేవా వ్యక్తి కశెట్టి జగన్ మంచి మనసు చాటుకున్నారు. రహదారికి ఇరువైపులా చిల్ల చెట్లు పెరిగిపోవడం వల్ల వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ అడ్డంకుల వల్ల ప్రమాదాలు సైతం జరుగుతున్నాయని గుర్తించిన జగన్, వెంటనే సమస్య పరిష్కారానికి నడుం కట్టారు. తన జన్మదినాన్ని పురస్కరించుకుని, బుధవారం నాడు ఎటువంటి



ప్రభుత్వ నిధులపై ఆధారపడకుండా, సొంత ఖర్చులతో రోడ్డుకు అడ్డుగా పెరిగిన చిల్ల చెట్లను తొలగించే కార్యక్రమాన్ని కశెట్టి జగన్ చేపట్టారు. రహదారిపై ఉన్న చెట్లను పూర్తిగా తొలగించడంతో, వాహనదారులకు రోడ్డు స్పష్టంగా, విశాలంగా కనిపించింది. చిల్ల చెట్లు తొలగించడంతో ఇకపై ప్రమాదాలు జరిగే అవకాశం తగ్గుతుందని ప్రజలు భావిస్తున్నారు. కశెట్టి జగన్ కేవలం ఉపాధ్యాయుడిగా మాత్రమే కాకుండా, అనేక సామాజిక సేవా కార్యక్రమాలలో తనదైన శైలిలో పాల్గొంటూ ప్రజల మన్ననలు పొందుతున్నారు.

చెట్లను తొలగించడం ద్వారా ప్రధాన రహదారిని సురక్షితంగా మార్చినందుకు ప్రజలు, ముఖ్యంగా నిత్యం ఆ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, కశెట్టి జగన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన చేపట్టిన ఈ మంచి పని ఇతరులకు ఆదర్శప్రాయమని స్థానికులు కొనియాడారు.

## టి.ఆర్.ఆర్.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

కందుకూరు,

స్థానిక టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల(స్వయం ప్రతిపత్తి)లో రాజనీతి శాస్త్ర విభాగం మరియు ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలు నరేంద్ర కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి విద్యార్థి అందుకుని ప్రగతి పథంలో పయనించాలని ఆకాంక్షించారు. ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ పి.రాజగోపాల్ బాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని హక్కులను ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని, రాజ్యాంగం సూచించిన విధులను పాటించాలని కోరారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు కోటపాటి నరేష్ రాజా మాట్లాడుతూ భారతదేశంలో అధికారానికి మూలం ప్రజలని రాజ్యాంగ ప్రవేశిక సూచిస్తోందని, ఆ ప్రవేశిక స్ఫూర్తితో ప్రజలు చైతన్యవంతులు కావాలని, తద్వారా సమాజాభివృద్ధిలో పాలుపంచుకోవాలని ఆకాంక్షించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజిని శాస్త్ర విభాగం మరియు ఎన్ఎస్ఎస్ విభాగం వారు సంయుక్తంగా జాతీయస్థాయి ఆన్లైన్ క్విజ్ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు మరియు సిబ్బంది రాజ్యాంగ ప్రవేశికను చదివి, రాజ్యాంగ విలువలు కాపాడతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ కో–ఆర్డినేటర్ డాక్టర్ ఎన్.వి.శ్రీహరి, విమెన్ ఎంపవర్మెంట్ సెల్ కో–ఆర్డినేటర్ డాక్టర్.కే.సుజాత, వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు డాక్టర్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




## పొట్టిలంకలో రాజ్యాంగ దినోత్సవం

కడియం

మండలంలోని పొట్టిలంకలో 76 వ రాజ్యాంగ దినోత్సవాన్ని అంబేద్కర్ యువజన సంఘం,జై భీమ్ యూత్ ఆధ్వరయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. బహుజన సమాజ్ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ నక్కా వెంకట రత్న రాజు అంబేద్కర్ విగ్రహానికి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది త్యాగధనుల పోరాటంతో మనదేశం 1947 ఆగష్టు 15 న స్వతంత్ర్యం భారత గా అవతరించింది. స్వతంత్ర్య దేశానికి రాజ్యాంగం ఉండాలనే అవశ్యకత ను గుర్తించి , రాజ్యాంగం తయారీకి సహచరులతో కలిసి రూపకల్పనచేసిన అంబేద్కర్ను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకుని స్మరించుకోవాలన్నారు. అనేక కష్ట నష్టాలు, ఒడిదుడుకులు , అనారోగ్య సమస్యలు నడుమ , సుమారు 3 సంవత్సరాలు రాత్రింబగళ్ళు కష్టించి అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం 1950 జనవరి 26 న అమలులోకి వచ్చిందన్నారు.అన్ని వర్గాల ప్రజలు అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలన్నదే అంబేద్కర్ రాజ్యాంగం ముఖ్య ఉద్దేశం అన్నారు.ఈ కార్యక్రమంలో కలిదిండి గోవిందు, కొత్తపల్లి శ్రీరాములు,న్యాయవాది బడుగు సత్తిబాబు,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నక్కా చంటి బాబు , నానాజీ , కప్పల బాస్కరావ్ , కొల్లపు వీరన్న , మొగలపు రాజు , గుర్రం కళ్యాణ్ , కొండేపూడి చిన్న , నెల్లి అన్నవరం , కొల్లపు ఆమోసు , జక్కల నాని , నాంబత్తుల సత్తిపండు , నేరిమెల్లి ప్రవీణ్ , నూకపేయ్యి శేఖర్ , ఏద్దు కార్తీక్ , రాయుడు విజయ్ , కోల్లపు డాన్ , తాళ్ళ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



## భారత రాజ్యాంగం మన జాతి ఆత్మకు ప్రతీక

### -టి ఆర్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ షేక్ నాగూర్ వలి

కందుకూరు, భారత రాజ్యాంగం మన జాతి ఆత్మకు ప్రతీకని టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ షేక్ నాగూర్ వలి ఉద్ఘాటించారు. బుధవారం ఉదయం 76.వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఆయన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో భారత రాజ్యాంగ పితామహుడు, ప్రపంచ మేధావి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులచే రాజ్యాంగ పీఠిక పఠనం చేయించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ షేక్ నాగూర్ వలి మాట్లాడుతూ, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సమైక్యతకు భారత రాజ్యాంగం దీపస్తంభమని అభివర్ణించారు. 2. సంవత్సరాల 11. నెలల 18. రోజుల వ్యవధిలో ప్రపంచంలోనే అతి ఉత్కృష్టమైన భారత రాజ్యాంగాన్ని తయారు చేసుకున్న మనం ధన్యులమని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు నడవాలన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, వక్తృత్వం పోటీలు నిర్వహించి, విజేతలుగా నిలిచిన వారికి ప్రశంసా పత్రాలను ప్రిన్సిపల్ షేక్ నాగూర్ వలి అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతరసిబ్బంది, విద్యార్థులు పాల్గొని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించి, ఆయన విశిష్ట సేవలను స్మరించుకున్నారు.



## భారత రాజ్యాంగ పితామహుడు, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం - ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు,




భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఉదయం కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్తల అపార త్యాగాలు, సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం సిద్ధాంతాలతో దేశ ప్రజలకు అందించిన ప్రాథమిక హక్కులు, భావ ప్రకటన స్వేచ్ఛ వంటి అమూల్యమైన వరాలు భారత ప్రజాస్వామ్య ప్రగతికి బలమైన పునాది అని పేర్కొన్నారు. దేశ ప్రజలందరూ రాజ్యాంగాన్ని గౌరవించి, తమ హక్కులతో పాటు విధులు కూడా నిబద్ధతతో నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, బెజవాడ ప్రసాద్, అల్లం వెంకటేశ్వర్లు, షేక్ రూబీ, కొత్తూరి వెంకట సుధాకర్, చుండూరు శ్రీనివాసరావు, చనమాల శ్రీధర్ కళ్యాణ్, రాచగర్ల శివ, గోరంట్ల బ్రహ్మయ్యతోపాటు పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు.

కడియం

మండలంలోని చైతన్య నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యయిని మధిర వెంకట కృష్ణ కామేశ్వరి మాట్లాడుతూ అందరం రాజ్యాంగానికి అనుగుణంగా నడుచుకోవాలని మనం తెచ్చుకున్న రాజ్యాంగాన్ని కాపాడుకుని అనుక్షణం ఆచరణలో చూపడం మన తక్షణ కర్తవ్యం అని పేర్కొన్నారు. రాజ్యాంగ ప్రవేశికను ప్రతిజ్ఞ చేయించారు. జన విజ్ఞాన వేదిక మండల గౌరవ అధ్యక్షులు గండి స్వామి ప్రసాద్ ,పండిత పరిషత్ జిల్లా అధ్యక్షులు పెరవలి యేసు బాబు, ఉపాధ్యాయిని లంక కాశీ అన్నపూర్ణ మాట్లాడుతూ ప్రపంచంలోనే రాజ్యాంగాలన్నిటిలో భారత లిఖిత రాజ్యాంగం అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుందని పేర్కొన్నారు. అనంతరం వ్యాసరచన చిత్రలేఖన పోటీల విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. పాఠశాల 8వ తరగతి విద్యార్థి పెదపూడి మహిమ రాజు అంబేద్కర్ మహనీయుని వేషధారణలో ఆకట్టుకున్నాడు.

